నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
22 జూన్
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్



# చంద్రబాబు శపథం నెరవేరిన వేళ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో.**

రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపరడంతో సీఎంగానే మళ్లీ అడుగుపెడతానని 2021లో ఆయన శపథం చేశారు. అది నేడు నెరవేరింది. సమావేశాల ప్రారంభం నేపథ్యంలో అసెంబ్లీకి చంద్రబాబు వచ్చారు. తొలుత అక్కడి మెట్ల వద్ద ప్రణమిల్లి లోపలికి అడుగుపెట్టారు. అనంతరం శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత శాసనసభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెదేపా ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలింగనం చేసుకున్నారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం, దానికి కొందరు వైకాపా సభ్యులు వంతపాడటం, సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడంతో చంద్రబాబు ఆరోజు తీవ్ర మనస్తాపం చెందారు.

**గతంలో చంద్రబాబు చేసిన శపథమిదీ..**

"ఇన్నేళ్లూ పరువు కోసం బతికాను. అలాంటిది ఈ రోజు సభలో నా భార్య ప్రస్తావన తెచ్చి అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. ఇలాంటి సభలో నేనుండను. మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు. మీ అందరికీ ఓ నమస్కారం" అని 2021 నవంబరు 19న శాసనసభలో చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. ప్రజాక్షేత్రంలోనే వైకాపాపై బదులు తీర్చుకుని, ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగు పెట్టారు.

**రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలో అడుగుపెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపరడంతో సీఎంగానే మళ్లీ అడుగుపెడతానని 2021లో ఆయన శపథం చేశారు. ఇప్పుడు ఆయన శపథం నెరవేరింది.**



- సగర్వంగా గౌరవ సభలోకి..
- ఏపీ సీఎం చంద్రబాబు



## ఏపీ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు

**సీనియారిటీకి పెద్ద పేట**
**పోలీస్ ఉన్నతాధికారికా అపార అనుభవం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత నూతన డీజీపీగా సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఏడీజీ శంకరబత్ర బాగ్చి, కేఎల్ మీనా, అతుల్ సింగ్, ఐజీ వినీత్ బ్రిజ్ లాల్, శ్రీకాంత్, డీఐజీ రాజకుమారి, నవీన్ జెట్టి, మోహన్ రావు తదితరులు ద్వారకా తిరుమలరావుకు అభినందనలు మిగతా 3వ పేజీలో

## ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు

**స్పీకర్‌గా తెదేపా సీనియర్ నేత ఏకగ్రీవ ఎన్నిక**
**ఇప్పటివరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అయ్యన్నపాత్రుడు**
**పలు శాఖల మంత్రిగా పనిచేసిన అనుభవం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఒకే ఒక నామినేషన్ రావడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. తెదేపాలో సీనియర్ నేతగా కొనసాగుతున్న అయ్యన్న.. కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత సీనియర్. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాది 1983లో తొలిసారి నర్సీపట్నం నుంచి విజయం సాధించారు. ఇప్పటి వరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి అనకాపల్లి ఎంపీగానూ విజయం సాధించారు. పలుశాఖలకు మంత్రిగా పనిచేశారు. గతంలో కంటే ఈసారి 24,756 ఓట్ల మెజార్టీతో నర్సీపట్నం ప్రజలు గెలిపించారు.





## జనం.. ప్రభంజనం..

**జననీరాజనం**
**గుంటూరులో పెమ్మసానికి అద్భుత ఆహ్వానం**
**ఘనంగా విజయోత్సవ ర్యాలీ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పార్లమెంట్ ప్రజానీకం పెమ్మసానిని ఆహ్వానించేందుకు జనం ప్రభంజనంలా తరలివచ్చారు. పెదకాకాని రోడ్డు, వై జంక్షన్ నుంచి మొదలైన ర్యాలీకి అడుగడుగునా ప్రజలు జననీరాజనం పలికారు. గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రిగా ఇటీవలే ప్రమాణ స్వీకారం చేసిన తరువాత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు తొలిసారిగా గుంటూరులో అడుగుపెట్టారు. కాగా ఈ విజయోత్సవ ర్యాలీలో ప్రజలు వేలాదిగా తరలివచ్చి అడుగడుగున మిగతా 3వ పేజీలో

## కృపా పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయుల సహవాసం



మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల టౌన్ క్రీస్తు కృప పరిచర్య ప్రార్థనా మందిరంలో నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నియోజక వర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు ప్రెసిడెంట్ రాయ నూతల చంద్ర య్య వాక్యాన్ని అందించి దైవ సేవకులను బలపరిచారు. ఈ కార్యక్రమా నికి అధ్యక్షులుగా మాగులూరి చంద్రపాల్ నిర్వహించారు. కృప ఆత్మీ యుల సహవాసం( పాస్టర్ ఫెలోషిప్) మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ గా పేరువాల ఆనందరావు,వైస్ ప్రెసిడెంట్ గా సిహెచ్ చిన్న బాలరాజు, సెక్రటరీగా దేగల ఐజాక్ పాల్, జాయింట్ సెక్రటరీగా ఆరు ముళ్ళ పేతురు, ట్రెజరర్ గా కెవిస్సార్ అంబేద్కర్ మెంబర్స్ గా బుడిగ మేరి బాబు, ఆర్ శీను నాయక్, ఎం సాల్మన్, లాజర్,గౌరవ అధ్యక్షులుగా మాగులూరి చంద్రపాల్,బంకా యాకోబులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.

## ఈ నెల 23 న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్,గుంటూరు వారు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.ఆ క్రమంలో భాగంగా పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం,కొమెరపూడి గ్రామంలో జూన్ 23 వ తేదీ,ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన సీనియర్ ఎముకలు,కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్. గుడారు జగదీష్, సీనియర్ గుండె వైద్య నిపుణురాలు డాక్టర్. హరిత,ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్.అరుణ్,ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్. బాల భాస్కర్, జీర్ణ కోశ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్.లోకేష్ మరియు జనరల్ మెడిసిన్ వైద్య నిపుణురాలు డాక్టర్. శుభ కట్ట లు వైద్య సేవలు అందిస్తారు. ఈ ఉచిత శిబిరంలో షుగర్ పరీక్ష, గుండె పరీక్షలు మరియు ఊపిరి తిత్తుల సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గ్రూప్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్.కార్తీక్ చౌదరి తెలియ చేసారు.ఈ శిబిరానికి రాదలచిన వారు తమ పాత వైద్య రిపోర్టులను తీసుకురావలసినదిగా మనవి.మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 9700012398, 8886911511లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## యోగాతో మానసిక ప్రశాంతత



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: మన దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, , యోగ ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందుతామని యోగా గురువు బి కేశవరెడ్డి అన్నారు. శు క్రవారం పట్టణ పరిధిలోని హెూలీ ఫ్యామిలీ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో ఆయన ప్రత్యేక ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక నొప్పులు, జబ్బులను యోగా , ప్రాణాయామంతో నయం చేయవచ్చు అని, మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, మానసిక ఉల్లాసానికి యోగ ఎంతగానో సహకరిస్తుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా బ్యాసన చేయడం ద్వారా ఏకాగ్రత కుదురుతుందని తెలిపారు. అనంతరం యోగా శిక్షకులు విజయ కృష్ణ యోగాసనాలు చేయించారు. పాఠశాల ప్రిన్సిపల్ విజయరాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీఈటి అచ్చిరెడ్డి ,,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వంట సామగ్రి పంపిణీ

బొల్లాపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని రామలపురం ఎస్సీ కాలనీలో నివసించే మేకల రాజు, అళ్ళురమ్మ వాళ్ల ఇల్లు కరెంట్ ప్రాబ్లంతో కాలిపోయింది. వీరికి అరుంజ్యోతి సేవ సంగం ఆద్వర్యం లో బియ్యం, బట్టలు,వంతసమగ్రి పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టెంపూడి బర్న, గుంజరి పున్నయ్య ,కనకరాజు నసరయ్య,మన్నెం బుడ్డయ్య,శిఖ కోటేశ్వరరావు,పట్ర్టార లింగయ్య,శిఖ రామయ్య,దుపటి బాబు,పట్ర్టారా రాంబాబు,బైలాడుకు పోల్రాజు,దుర్గి అబ్రహం,బోమన బోయిన వెంకట వెంకటకోటయ,పట్ర్టారముసల్లయపాల్గొన్నారు.

# వీరపనేని నగర్ వాసులను ఆదుకోవాలి

- రెవెన్యూ అధికారులు బెదిరింపులు మానాలి
- హైకోర్టు సూచనతో పొజిషన్లోకి వెళ్లిన లబ్ధిదారులు
- ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకునేందుకు రెవెన్యూ ఉద్యోగులు, వైసీపీనాయకులు
- పేదలను ఆదుకోవాలని ఎమ్మెల్యే జీవీకి విన్నవిస్తున్న వీరపనేని నగర్ వాసులు



వినుకొండ, మేజర్‌న్యూస్: హైకోర్టు సూచనల మేరకు మండలంలోని విఠంరాజు పల్లి గ్రామం వీరపనేని నగర్ వాసులు ప్రభుత్వం మంజూరు చేసిన నివేషణ స్థలాల్లో లబ్ధిదారులు చేస్తున్న ఇంటి నిర్మాణ పనులను స్థానిక వైసిపి నాయకులు,రెవిన్యూ ఉద్యోగులు కొందరు బెదిరించి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని లబ్ధిదారులు వాపోయారు.ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జోక్యం చేసుకొని వీరపనేని నగర్ పేదలకు న్యాయం చేయాలని బాదిత లబ్ధిదారులు కోరుతున్నారు.ఇళ్ల స్థలాల పోరాట కమిటీ,గ్రామ సిపిఎం పార్టీ శాఖ నాయకులు కె హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా లబ్ధిదారులు వారికి కేటాయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణం పనులు చేపడుతున్నారు.దీనిని కొందరు వైసిపి నాయకులు రెవెన్యూ అధికారులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ 2003లో అప్పటి ఎమ్మెల్యే వీరపనేని ఎలమందరావు హయాంలో సుమారు 50 మందికి ఒక్కొక్కరి 3 సెంట్లు చొప్పున నివేషణ స్థలాలు అందజేశారన్నారు.లబ్ధిదారులు కంచర్ల సరిత,వేముల వెంకటేశ్వర్లు,కంచర్ల నాగేశ్వరమ్మ,సంద్రపాటి మేరమ్మ,ఎలగాల శేషయ్య, జాస్తి వీరాంజనేయులు,మురుగుల నాగరాజులతో పాటు 23 మంది రేకుల షెడ్డు,గుడిసెలు ఏర్పాటు చేసుకుని నివసిస్తుండగా జగనన్న కాలనీ పేరుతో వైసిపి అనుకూలమైన వ్యక్తులకు సెంటు నర ఇచ్చేందుకు 2020 జూన్ 21వ తేదీన స్థానిక వైసిపి నాయకులు,ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ మరికొందరు కలిసి పేదల స్థలాలను ఆక్రమించే ప్రయత్నం చేసినట్లు ఆయన తెలిపారు.వైసిపి నాయకులు అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అండదండలతో పేదల ఇళ్ళను దౌర్జన్యంగా కూల్చివేసి నిర్మాణం సామాగ్రి,కరెంటు మీటర్లు అక్రమంగా తీసుకువెళ్లినట్లు తెలిపారు.అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించగా నివేషణ స్థలాలు పేదలకు చెందినవేనని,అధికారులు జోక్యం చేసుకోరాదని హైకోర్టు ఆదేశించింది.బాధితులు గత ఏడాది వారి నివేషణ స్థలాల్లో ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేయగా వైసిపి నాయకులు దౌర్జన్యంగా అడ్డుకొని దాడికి ప్రయత్నించడం జరిగిందని హనుమంత్ రెడ్డి తెలిపారు.పేద లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేయడంతో గతంలో నిర్మాణ పనులు నిలిపివేశారు. రాష్ట్రంలో అధికారం మారిన తరుణంలో గత ఐదు రోజులుగా పనులు ప్రారంభించడం జరిగిందని, అయినప్పటికీ స్థానిక వైసిపి నాయకుల ఒత్తిడితో రెవిన్యూ వారి శ్రీహరి,వీఆర్వో నాగరాజు లబ్ధిదారులను బెదిరించేందుకు ప్రయత్నించినట్లు ఆయన వివరించారు.వీరపనేని నగర్ కాలనీ నివేషణ స్థలాల లబ్ధిదారులకు హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని,అధికారులు ఎవరూ జోక్యం చేసుకోరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నట్లు తాము వివరించినప్పటికీ నిర్మాణ పనులు ఫోటోలు తీసి బెదిరించి ప్రయత్నం చేశారని ఆయన అన్నారు.వీరపనేని నగర్ వాసులకు జరుగుతున్న అన్యాయాన్ని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు విన్నవిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అండగా నిలిచి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే అందుబాటులో లేరని అసెంబ్లీ సమావేశాలు అనంతరం ఎమ్మెల్యే వినకొండకు రాగానే తాము కలిసి ఆయనకు తమ గోడును విన్నవించుకుంటామని బాధ్యతలు తెలిపారు.కార్యక్రమంలో జాస్తి లింగయ్య,శేషయ్య,ఎం నాగరాజు,పూరి మావిళ్ళ అంజమ్మ,చింతపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జూలకంటి బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం



మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరీక్షణ శుక్రవారం ఫలించింది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకా ర మహెూత్సవం సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మారెడ్డి అను నేను.. అంటూ ప్రమాణం ప్రారంభించగానే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు టీవీల ముందు కూర్చుని హర్షద్వానాలు చేశారు. చరిత్ర తిరగరాసే విధంగా రికార్డ్ మెజార్టీ సాధించిన బ్రహ్మ రెడ్డి ప్రమాణ స్వీకా రం చేస్తుండటంతో ఇన్ని సంవత్సరాలు తాము పడిన కష్టానికి ఫలితం లభిం చిందని ఆనంద భాష్పాలు రాల్చారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.... పల్నాడు ప్రజల బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు తాను ముందు ఉంటానని తనకు మద్దతు ఇవ్వాలనే నినాదంతో ప్రచార పర్వాన్ని నిర్వహించిన బ్రహ్మారెడ్డికి మాచర్ల నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో భారీ విజయాన్ని నమోదు చేశారు. నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాగలవని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.మాచర్ల నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ప్రజలు పలుకూడాళ్లలో చర్చించుకుం టున్నారు.బ్రహ్మారెడ్డి ప్రమాణస్వీకారం మహెూత్సవం సందర్భంగా పలు గ్రామా లలో పట్టణంలోని పలుకూడాల్లులో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# కేసానుపల్లి లో కలుషిత నీటి కలకలం

- 20 మందికి అస్వస్థత
- ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు, వృద్ధులు
- భయంతో వనిగిపోతున్న కేసానుపల్లి గ్రామస్తులు







దాచేపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కేసానుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు గత ప్రభుత్వంలో త్రాగునీటి కోసం మురికి కాలువల పక్కనే బోర్లు వేయ డం జరిగింది . మురికి కాలవలు ,బోర్లు ఒకే దగ్గర ఉం డటం తో త్రాగునీరు కలుషితంగా మారింది . త్రాగునీ టిలో పురుగులు కూడా వస్తున్నాయి . అవి త్రాగిన ఎస్సీ కాలనీ గ్రామస్తులు గత మూడు రోజుల నుంచి త్రాగు నీరు కలుషితం కావటంతో ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారు. ఆ బోర్ వాటర్ తాగిన ప్రజలు అనా రోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. బోర్ వాటర్ పూర్తిగా కలుషితం అవ్వటంతో, ఆ నీటిని తాగి అనారోగ్య 20 మంది చిన్నారులు , మహిళలు , వృద్ధులు , వాంతులు విరోచనాలు కావడంతో దాచేపల్లి నగర పంచాయతీలోని కృష్ణ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.బాధితలో కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కలుషిత నీరు త్రాగి గత మూడు రోజుల నుంచి గ్రామంలోని ప్రజలు అనారోగ్య పాలుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మురుగునీరు కాలువల పక్కనే బోర్ ఏర్పాటు చేయడం వల్లే తాము అస్వస్థతకు గురవుతు న్నామని బాధితులు వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం, అధికారులు స్పందించి కలుషిత నీరు కాకుండా మంచినీటిని ప్రజలకు అందించి ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## విత్తనాలు షాపులను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

దాచేపల్లి, మేజర్‌న్యూస్: మండలం లోని విత్తన షాపులను జిల్లా వ్యవ సాయ అధికారి కార్యాలయం నుం చి వచ్చిన ఏ.డి.ఏ రవికుమార్ , మం డల వ్యవసాయ అధికారి పాప కుమా రి శు క్రవారం తనిఖీ నిర్వహిం చడం జరిగింది .వివిధ విత్తన షాపు లలో స్టాక్ రిజిస్టర్ లను, ఇన్వాయి సులను, సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్లను, స్టాక్ నిల్వలను పరిశీలించారు.సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్స్ లేకుండా డీలర్లు ఎవరు విత్తనాలు అమ్మవద్దని , ఎవరై నా అనుమతి పత్రాలు లేకుం డా విత్తనా లు విక్రయించినట్లయితే విత్త న చట్టం 1983 ప్రకారం చట్ట ప్రకా రం చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. అదేవిధంగా ఏ రక మైన విత్తనాలను ఎమ్మార్పీకి మించి అమ్మి నట్లయితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాజలో వేడుకగా ఏరువాక పౌర్ణమి

- విఘ్నేశ్వరుని దర్శించుకున్న భక్తజనం
- ఉండ్రాళ్ల ప్రసాదాన్ని పంపిణీ చేసిన పెదకాపులు

**మంగళగిరి మేజర్ న్యూస్**

ఏరువాక పండుగను మంగళగిరి–తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని కాజ రైతులు శుక్రవారం సాయంత్రం సంప్రదాయబద్ధంగా జరుపుకొన్నారు. కులవర్గ రహితంగా జ్యేష్ఠమాసం పౌర్ణమి రోజున ఏరువాక జరుపుకోవడం కాజలో ఆనవాయితీగా వస్తోంది. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ఈ ఊరివారు, ఆడపడుచులు ఏరువాక ఉత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. ఏరువాక ఉత్సవంతో కాజలో కోలాహలం నెలకొంది. కాజలోని అగస్తేశ్వరస్వామి (శివాలయం) ఆలయ ప్రాంగణంలోని రత్నగర్భగణపతి ఆలయం విగ్రహం వద్దకు స్థానికులందరూ తరలివచ్చి పూజలు నిర్వహించారు. స్వామి వారికి మొదట నైవేద్యం పెట్టి ఆ ఉండ్రాళ్ల ప్రసాదాన్ని పెదకాపులు సింహాద్రి వెంకటరామారెడ్డి, కుక్కల కోటేశ్వరరావు, బొమ్ము పిచ్చిరెడ్డి, చెన్నం శ్రీనివాసరావులు స్వహస్తాలతో భక్తులకు పంపిణీ చేశారు. ఉండ్రాళ్ల ప్రసాదం కోసం భక్తులు పోటీపడ్డారు. ఇక్కడ విఘ్నేశ్వరుని గుడికి నాలుగువైపులా ఉన్న నాలుగు స్తంభాలు... ధర్మ, అర్థ, కామ, మోక్షాలకు ప్రతీకలని స్థానికుల విశ్వాసం. గ్రామపెద్దలు (పెద్దకాపులు) ఏరువాక పర్వదినాన ఈ స్తంభాలను అధిరోహించి ఉత్సవాన్ని



తిలకించడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు. ప్రసాదాలు స్వీకరించిన వారికి బాధలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్దిస్తాయని ఈ ప్రాంత వాసుల ప్రగాఢ నమ్మకం. ఏరువాక పౌర్ణమి సందర్భంగా వర్షపు జల్లులు కురవడంతో భక్తులు, రైతులు పులకించారు. విఘ్నేశ్వరుని సన్నిధిలో వృషభ పూజ జరిపి ట్రాక్టర్లు, నాగళ్లు, ఎడ్ల బండ్లు, వ్యవసాయ ఉపకరణాలు, అరకలు కట్టి పసుపు, కుంకుమలు రాసి గుడివద్దకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏరువాక సాగారోరన్నో.. చిన్నన్నా అంటూ రైతులు ఉత్సాహభరిత వాతావరణంలో లాంఛనంగా దుక్కి దున్నారు. పంటలు బాగా పండాలని, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని మొక్కుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కాజ రైతు మారెళ్ల సత్యమారెడ్డి ,పొంగలి, చక్రపొంగలి, పులిహోర ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఏరువాక ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి విఘ్నేశ్వరుని సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఏరువాక పౌర్ణమి ఉత్సవాన్ని తిలకించేందుకు మంగళగిరి, కాజ సమీప గ్రామాల ప్రజలు కూడా తరలివచ్చారు. ఏరువాక పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. 90అడుగుల ఎత్తైన విద్యుత్ లైట్ల ప్రభ భక్తులను విశేషంగా ఆకర్షించింది. కాజలోని కోలాట బృందం, బాలల సంఘం, ప్రజాసాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించాయి. కాజలో ఏరువాక ఉత్సవం తిరునాళ్లను తలపించింది.

## మానసిక దృఢత్వాన్ని కలిగించేదే యోగ : జేసీ రాజకుమారి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటమే కాకుండా శారీరక, మానసిక ధృడత్వానికి యోగా ఒక మంచి సాధనమని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆయుష్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన 10వ అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్, డిఎంఅండ్ హెచ్‌ఓ డా.విజయలక్ష్మీ, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ రాజేశ్వరి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ సజీల పాల్గొన్నారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక నర్సింగ్



విద్యార్థులు, వివిధ కాలేజీల విద్యార్థులు, యోగా ట్రైనర్ లు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా కోచ్ సాంబశివరావు సరాసరి ఒక గంట పాటు యోగాను అందరితో చేయించారు. కార్యక్రమం అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మీడియా వారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అయూష్ శాఖ అన్ని జిల్లాలో ఈ యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. శారీరక, మానసిక, ఉల్లాసానికి ప్రస్తుత జీవన శైలి లో హార్మోన బ్యాలెన్స్‌ను తగ్గించేందుకు యోగా ను ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఆచరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి కొరారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారిణి డా.స్వర్ణ కుమారి, మెడికల్ అధికారులు డా.వాసు చంద్రిక, డా.శోభ రాణి, డా.హిమ బిందు, డా.సుబ్బారెడ్డి, డా.రెష్మా, డా.హసీన బేగం, ఐసిడిఎస్ పిడి ఉమా దేవి, డిఈఓ శైలజ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి పాల్గొన్నారు.





## జనం.. ప్రభంజనం..

(మొదటి పేజీ తరువాయి)

గజమాలలు, హారతులతో గుంటూరుకు స్వాగతం పలికారు. వై జంక్షన్ నుంచి మొదలైన ఈ ర్యాలీలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు, ఆటోనగర్ అసోసియేషన్, వాసవి హోల్ సేల్ క్లాత్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ తో పాటు పలువురు అభిమానులు, కార్యకర్తలు భారీ గజమాలతో పెమ్మసానికి ఆహ్వానం పలికారు. ఎక్కడా ప్రజా జీవనానికి ఇబ్బంది లేకుండా సాగిన ఈ భారీ ర్యాలీలో అభిమానులు 'జై పెమ్మసాని' అంటూ జేజే ధ్వానాలు చేస్తూ, క్రాకర్స్ కాలుస్తూ, కేక్ కటింగ్ నిర్వహిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**ర్యాలీ సాగిందిలా..**

ఏడు నియోజకవర్గాల నుంచి విచ్చేసిన టిడిపి, జనసేన, బిజెపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కోలాహలంగా జరిగిన ఈ ర్యాలీ సాయంత్రం నాలుగు గంటల కల్లా 16వ నెంబర్ జాతీయ రహదారి మీదుగా ప్రారంభమైంది. తొలుత నాగార్జున యూనివర్సిటీ వద్ద గల టోల్ ప్లాజా నుంచి టిడిపి నాయకులు ర్యాలీగా రావాలనుకున్నప్పటికీ ప్రజా రవాణా ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో ర్యాలీని వై జంక్షన్ నుంచి ప్రారంభించడం జరిగింది. అక్కడి నుంచి గుంటూరు ఆటోనగర్, ఆర్టీసీ బస్టాండ్, జిన్నా టవర్ సెంటర్, ఏసీ కళాశాల, హిందూ కళాశాల, శంకర్ విలాస్ ఫ్లైఓవర్, అమరావతి రోడ్డులోని చిల్లీస్ రెస్టారెంట్ మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్ లో గల శ్రీ కన్వెన్షన్ వరకు ఈ ర్యాలీ అంగరంగ వైభవంగా కొనసాగింది.

**ఆత్మీయ విందు**

తన విజయానికి సహకరించిన ఏడు నియోజకవర్గాల్లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులను విజయోత్సవ సభకు పెమ్మసాని చంద్రశేఖర్ గారు స్వయంగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. బాగా కార్యక్రమంలో భాగంగా నాయకులను అభిమానులు ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత ఎన్డీఏ కోటమి మిత్రపక్ష నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి పెమసాని గారు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పిడుగురాళ్ల మాధవి, మొహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాల్ల నరేంద్ర కుమార్ తో పాటు కాపు నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, టిడిపి నాయకులు భీమనాథం భరత్ రెడ్డి, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కె. రజని, బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఒత్తిడిని అధిగమించవచ్చు.. ఎంపీడీవో

**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** ప్రతిరోజు యోగా చేయడం వలన మనిషి ఒత్తిడికి దూరం కావచ్చని దానిని అధిగమించే విధంగా యోగ తోడ్పడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివన్నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామంలో పంచాయతీ మంచినీటి చెరువు వద్ద చెట్లు నాటే కార్యక్రమానికి ప్రజా



ప్రతినిధులతో అధికారులు కలిసి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు యోగా చేసేవారు శక్తిమంతులుగా మారతారని యోగ నిత్య జీవితంలో ఒక భాగం ఉంటే మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు అన్నారు. చిన్న నాటినుండి యోగా యొక్క ప్రాముఖ్యతను భావి భారత పౌరులకు తెలియజేయాలని ఆ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎంపీడీవో శివన్నారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు, పంచాయితీ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డీజీపీ మహోన్నతమైన వ్యక్తి

**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** నూతనంగా ఎంపికైన రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఎంతో మహోన్నత మైనటువంటి వ్యక్తి అని తుళ్ళూరు ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ జొన్నలగడ్డ శంకర రావు అన్నారు. శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు



ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ నాగ మల్లేశ్వరరావు, రామ్మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## ఏపీ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన ద్వారకా తిరుమలరావు ప్రస్తుతం రాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారుల సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కర్నూలు ఏఎస్పీగా మొట్టమొదటి పోస్టింగ్ చేపట్టారు. తర్వాత కామారెడ్డి, ధర్మవరంలో ఏఎస్పీగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్పీగా పదోన్నతి పొందాక... అనంతపురం, కడప, మెదక్ జిల్లాలతో పాటు విజయవాడ రైల్వే, సీఐడీ, సీబీఐ విభాగాల్లో ఎస్పీగా పనిచేశారు. అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూన్ నుంచి ఇప్పటి వరకు ఆర్టీసీ ఎండీగా పనిచేశారు. తిరుమలరావుకు నిక్కచ్చిగా వ్యవహరించే సమర్థ అధికారిగా పోలీసు శాఖలో గుర్తింపు ఉంది.

## జొన్నలగడ్డలో ఏరువాక పూర్ణిమ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:**

జొన్నలగడ్డ గ్రామంలో ఎరువాక పూర్ణిమ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎరువాక కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం భూమి పూజ చేసి కార్యక్రమం ప్రారంభించినారు. తదుపరి నవ ధాన్యాలు పొలంలో చల్లినారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ గ్రామ ఉపసర్పంచ్ నామా శ్రీనివాసరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వివిఐటి స్నాతకోత్సవం




**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈస్నాతకోత్సవ వేడుకలలో క్లాస్ ఆఫ్ 2024కు ఉత్తమ ప్రతిభ కనబరచిన 10 మంది విద్యార్థులకు బంగారు పతకము, ప్రశంసా పత్రాలతోపాటు 1116 మంది పట్టభద్రులకు డిగ్రీలు ప్రధానం చేసారు. ఈ వేడుకలో భారతీయ సంస్కృతిని ప్రతిభంబించేలా విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ డా౹౹ కె. మన్మథరావు, జె.ఎన్.టి.యు. కాకినాడ గౌరవ వైస్ ఛాన్స్ లర్ డా౹౹ జి.వి.ఆర్. ప్రసాదరాజు, వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపాల్ డా౹౹ వై. మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భముగా 2020–2024 విద్యా సంవత్సరానికి గాను అత్యుత్తమ ప్రతిభ కనబరచి కళాశాల టాపర్ గా నిలచిన విద్యారిని జి.ఎన్.ఎస్.ఎస్.ఎల్. వెంకట జ్వాలకు వాసిరెడ్డి వెంకటాద్రి బంగారు పతకాని ముఖ్యఅతిధి హైకోర్టు జడ్జి జస్టిస్ డా౹౹ కె. మన్మథరావు అందచేసారు. ముఖ్యఅతిధి జస్టిస్ డా౹౹ కె. మన్మథరావు మాట్లాడుతూ జీవితంలో నూతన ప్రపంచంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తు పరిస్థితులను ఆకలింపు చేసుకొని మంచిని వెతకాలని సూచించారు. ఏరంగంలో ముందుకు వెళ్లాలన్న వ్యక్తిత్వ వికాసం ముఖ్యమని ఎదుటివ్యక్తిని గౌరవించాలని అన్నారు. సమాజంపట్ల అవగాహన కలిగిఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తపరిచే పరిస్థితులు ఆలోచనలలో మంచిని చూడాలని అన్నారు. నిత్యవిద్యార్థిగా ఉండాలని గమ్యంవైపు ముందుకు సాగాలని విద్యార్థులకు తెలిపారు. తల్లిదండ్రుల కలలు సాకారంచేసే విధంగా నిరంతరం శ్రమించాలని అన్నారు. ఏవృత్తిలో వున్నా బాధ్యతను విస్మరించరాదని పేర్కొన్నారు. జె.ఎన్.టి.యు కాకినాడ వైస్ ఛాన్సర్ డా౹ జి.వి.ఆర్. ప్రసాదరాజు మాట్లాడుతూ జె.ఎన్.టి.యు కాకినాడ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యతోపాటు మానవత్వ విలువలను మంచి ఆలోచనా విధానాన్ని అలవర్చుకొనే విధంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నదని అన్నారు. అనతికాలంలోనే వివిఐటి కళాశాల ఉన్నత స్థితిని అందుకుందని కొనియాడారు. డిగ్రీలు పొందిన విద్యార్థులు భవిషత్తులో మెరుగైన విజయాలను సాధించి అందరు గర్వపడే విధంగా ఉండాలని సూచించారు. వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదేవిధంగా ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి సాధ్యమైనంత మంచి చేయాలని సూచించారు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ, సవాళ్లను అధికమిస్తూ ఉన్నత స్థితికి చేరుకోవాలని రైజింగ్ సన్ స్టేట్ కు సేవచేయాలని అనంతరం వివిఐటి ప్రిన్సిపల్ డా? వై. మల్లిఖార్జునరెడ్డి కళాశాల వార్షిక ప్రణాళికను భవిష్యత్తు కార్యాచరణను ఈ వేడుకలో ప్రకటించారు. ఈకార్యక్రమములో డీన్ ఆఫ్ అకడమిక్ డా౹౹ కె.గిరిబాబు, విభాగాధిపతులు మరియు ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు సీఎం చంద్రబాబు నివాళి..



**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** దివంగత నేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళు లర్పించారు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్న సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వెంకట పాలెం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని అదే ధ్యేయంతో నేటికీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. ఆయన వెంట మంత్రులు అచ్చం నాయుడు తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, స్థానిక టిడిపి నేతలు మండల పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు బెల్లంకొండ నరసింహారావు కొండేపాటి బుజ్జి ,బెజవాడ రమేష్ బెజవాడ నరేంద్ర దామినేని శ్రీనివాసరావు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ జమ్ముల అనిల్, ఉప్పలపాటి సాంబశివరావు, కొల్లి నరేంద్ర తదితర మండల స్థాయి నేతలు మహిళలు రాజధాని రైతులు అమరావతి ఉద్యమకారులు పాల్గొని చంద్రబాబుకు అభివాదం చేశారు.

# ప్రపంచానికి భారతదేశం అందించిన వరం యోగ





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రపంచానికి భారతదేశం అందించిన వరం యోగ అని, యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్ మంగాదేవి గారు అన్నారు. శ్రీవేంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎన్ మంగాదేవి గారు మాట్లాడుతూ, క్రమం తప్పకుండా యోగా సాధన

**- డాక్టర్ ఎన్ మంగాదేవి**

చేస్తే, ఆనందకరమైన జీవితాన్ని అనుభవించ వచ్చని తెలియజేశారు. చేతన కార్యనిర్వా హకురాలు మరుద్వతి గారు మాట్లాడుతూ" యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" అనే నినాదంతో యావద్భారతం ఈ సంవత్సరం యోగాదినోత్సవాన్ని జరుపుకుంటుందని, ప్రాచీన భారతీయ సాంప్రదాయం యొక్క ప్రతికగా స్వీకరించి యోగాను అందరూ సాధన చేయాలని ఆకాంక్షించారు. అనంతరం బాలకుటీర్ సీఏవో దుర్గా రఘురామ్ గారు మాట్లాడుతూ, యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావ డానికి ఉపయోగపడే సాధనమని తెలియజేశారు. తదనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సహకార్యదర్శి జయశ్రీ గారు, ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జున రావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ దృశ్యమాలిక













రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే ల చేత ప్రోటెం. స్పీకర్. గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వైకాపా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు.
గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో












# బొర్రా త్యాగం-దక్కేనా ప్రాధాన్యం

సత్తెనపల్లి,మేజర్‌న్యూస్

రాజకీయం అంటే పదవి కోసమే. అంతిమ లక్ష్యం అధికారమే.గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతీ ఒక్కరినీ కలుపుకు పోవాలి, ప్రతీ సమస్యపై స్పందించాలి, ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలి,పార్టీ కోసం ఖర్చు చేయాలి, అన్నింటికన్నా విలువైన సమయాన్ని కేటాయించాలి.ఇంత చేసి ఒక గుర్తింపు తెచ్చుకుని రాజకీయాల్లో కీలకంగా నిలిచే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థాయికి చేరుకోగానే ఇన్నాళ్ళ శ్రమను,విలువైన సమయాన్ని, ధనాన్ని,క్యాడర్ తనపై పెట్టుకున్న ఆశల్ని త్యాగం చేసి మరొకరికి మద్దతు పలకాలంటే ఆ బాధ,వేదన గుండెల్ని పిండేస్తది.అది అనుభవించే వారికే తెలుస్తది.మరి అలాంటి పరిస్థితి ఎదుర్కొన్న నేత ఎవరో అనుకుంటు న్నారా ఆయన మరెవరో కాదు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన నేత,మెగా అభిమాని బొర్రా వెంకట అప్పా రావు.తాను త్యాగం చేసి మద్దతు పలికిన నాయకుడు రాజకీయ ఉద్దండులు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ.

**మెగా కుటుంబంపై అభిమానంతోనే..**

చిన్నతనం నుండే మెగాస్టార్ చిరంజీవికి అభిమాని. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను కలిగి ఉండి రాజకీయాల్లో అవగాహన పెంచుకున్నారు బొర్రా వెంకట అప్పారావు. చిరంజీవి ప్రజరాజ్యం పెట్టినప్పుడు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తదనంతరం జనసేనలో చేరి పవన్ కళ్యాణ్ వెంట నడిచారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం,ఆశయాల కోసం శ్రమించారు.చేజర్ల కపోతేశ్వరస్వామి ఆలయంలో రాజ శ్యామల యాగం చేశారు, వైసిపి ప్రభుత్వంలో నష్టపోయిన కౌలు రైతులకు ఆర్థిక సాయం చేయాలని సంకల్పించిన పవన్ కళ్యాణ్ కు అనుమతులు ఇవ్వకుండా ఉన్న పరిస్థితుల్లో తన స్వగ్రామమైన ధూళిపాళ్లలో ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని అప్పటికప్పుడు ఏర్పాటు చేసి కౌలు రైతు భరోసా యాత్రను నిర్వహించడానికి, అది విజయవంతం అవ్వటానికి బొర్రా కృషి చేశారు. అలాగే తెలంగాణలో జనసేన పార్టీ పోటీ చేస్తున్న సమయంలో ఆయా అభ్యర్థులకు పెద్ద మొత్తంలో ఫండ్ ఇచ్చారు. పార్టీ బలోపేతం కోసం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం అడిగిన వారికి కాదనకుండా, ఖర్చుకు వెనకాడకుండా కోట్లు వెచ్చించారు.

**ఆ ఇద్దరి రాయబారంతోనే రాజీపడ్డ బొర్రా:** నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయ డానికి అనేక గ్రామాల్లో తిరిగి ప్రజల్లో మమేకమవుతూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వారికి ఆర్థిక సహా యం చేస్తూ, మేమున్నాము పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాను అంటూ ప్రజ లకు భరోసానిస్తూ, జనసేన పార్టీని ప్రజలకు దగ్గర చేసినటు వంటి నాయకుడు బొర్రా వెంకట అప్పారావు. అయితే మొన్న ఎన్నికల్లో టిక్కెట్ ఆశించారు. నిరాశే ఎదురైంది. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎన్నికలు హొరాహొరీగా జరుగు తుండటంతో కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, గురజాల అభ్యర్థి యరపతినేనిల రాయబారంతో వారు చెప్పిన కారణాలు, ఇచ్చిన హామీతో వెనక్కి తగ్గారు. పిఠాపురం వెళ్లారు పవ న్ కళ్యాణ్ ను కలిశారు ఆయనకు మద్దతుగా అక్కడ ప్రచారం నిర్వహించారు ఆయన ఆదేశాలతో సత్తెనపల్లి లో కన్నా లక్ష్మీనారాయణ కోసం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఆర్థికంగా కూడా సహకరించారు.కన్నా గెలు పు కోసం కృషి చేశారు. ఇక ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో కన్నా లక్ష్మీనారాయణ విజయం సాధించటం తెలిసిందే.

## బొర్రా త్యాగానికి గుర్తింపు ఉంటుందా..!?

**ఇక జనసేన పార్టీ కోసం శ్రమించి, చివరి నిమిషంలో నామినేషన్ వెనక్కి తీసుకొని, కన్నా లక్ష్మీనారాయణ గెలుపు కోసం కృషి చేసిన బొర్రా వెంకట అప్పారావుకు పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబుతో మాట్లాడి సముచిత గౌరవాన్ని దక్కేలా చూస్తామని ఇచ్చిన హామీ ఇచ్చిన కన్నా లక్ష్మీనారాయణ ఇప్పుడు ఎలాంటి పదవి వచ్చేలా చేస్తారనేది సర్వత్ర చర్చనీయాంశమైంది. మెగా కుటుంబం పట్ల ప్రేమ, అభిమానం,కీలక పరిస్థితుల్లో చూపిన సంయమనం బొర్రా వ్యక్తిత్వానికి నిదర్శనం అంటూ ఆయన అనుచరులు వ్యాఖ్యానిస్తున్నారు. తప్పకుండా తమ నాయకుడు అప్పారావుకు తగిన ప్రాధాన్యం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.**

# రెండు దశాబ్దాల తర్వాత నరసరావుపేట నుండి చట్ట సభలోకి టీడీపీ అభ్యర్థి





నరసరావుపేట, మేజర్‌న్యూస్

భారీ మెజార్టీతో విజయ బేరి మోగించిన నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు చట్ట సభలో అడుగు పెట్టారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి సగర్వంగా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.ఎన్నో అవమా నాలు,ఆటు పోట్లు ఎదు ర్కొని.. గెలుపే ధ్యేయంగా ప్రజల్లో మమేకమయ్యారు.ప్రత్యర్థుల కుట్రల పై పోరాడి భారీ మెజార్టీతో ప్రజా నాయకుడిగా చట్ట సభకు చేరారు. డా??చదలవాడ అరవింద బాబు అనే నేను అంటూ ప్రమాణ స్వీకారం చేశారు.నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానన్న మాటకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు.నరసరావుపేట ప్రజానీకం పెట్టుకున్న ఆశలు,ఆశయాలను సాకారం చేయడం కోసం అనునిత్యం ప్రజల్లోనే ఉంటానన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఫరిడవిల్లేలా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో నిలుస్తానని ఎమ్మెల్యే డా. చదలవాడ తెలిపారు.

# వైసీపీ కార్యకర్త పై దాడి: మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మేజర్‌న్యూస్



పట్టణంలోని 31 వ వార్డు లో గాయపడిన వైసిపి కార్యకర్త గాలిబ్ ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి కార్యకర్తలు పై టీడీపీ నాయకులు ,కార్యకర్తలు దాడులు చేస్తున్నారు. గెలిచారు మంచి పరిపాలన చేయండి అంతే కానీ మా పార్టీ కార్యకర్తల పై దాడు లు చేయటం పిరికి పందల చర్య.31 వార్డ్ కు చెందిన గాలిబ్ పై టీడీపీ నాయ కులు,కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దోషులను వెంటనే పోలీ సులు అరెస్ట్ చేయాలని కోరుతున్న పమిడిపాడు,యలమంద గ్రామాల్లో కొందరు టీడీపీ , జనసేన నాయకులు తమ పార్టీ కార్యకర్తలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యం లో వ్యక్తిగత దాడులు చేయటం మంచి పద్ధతి కాదు. వైసిపి కార్యకర్త గాలిబ్ కుటుంబానికి వైసిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది.

# చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్



మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గద్దె ఉమాశ్రీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కుటుంబక భవన్లో జరిగిన ఐద్వా పల్నాడు జిల్లా కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యాచారాల కు గురయిన మహిళలకు ఎక్స్ గ్రేషియా విడుదలచే యాలని కోరారు.ద్వాక్రా గ్రూపులు పొదుపును అంతర్గత రుణాలుగా తిప్పుకునేవారు ఇప్పుడు లక్షలు లక్షలు బ్యాంకులలో వుంటున్నాయని, అవసరాలకు ఉపయిాగ పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్ వాడీలు కరోనా సమయములో ప్రాణాలుసహితం లెక్క చేయకుండా ఈటింటింకి తిరిగి మందులు ఆహారం ఇచ్చి ప్రజల ప్రాణాలు కాపాడారని,కాని వారు ఏ ప్రభుత్వం వచ్చిన రాజకీయ వేధింపులకు గురౌతున్నారని ఆమె ఆవేదనకు వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం అం గన్వాడీలను రాజకీయ వేధింపులనుండి కాపాడాలని ఆమెకోరారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్య దర్శి గుంటుపల్లి రజని మాట్లాడుతూ మహి ళలకు,ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు.పెన్షన్స్ సచి వాలయాల ద్వారా పంపిణీ చేయాలని కోరా రు.ఈసమావేశంలో స్పందన, అనూష, సుజాత, ఐ పద్మ ,సావిత్రి ,టి లక్ష్మిలు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఆత్మస్థైర్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించేదే యోగ

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ పెదకూరపాడు నందు యోగా దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కిసాన్ మోర్చా పల్నాడు జిల్లా సెక్రెటరీ గోగినేని వెంకటరమణ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో యువత అనేక రకాల చెడు వ్యసనాలకు వారి జీవితాలను బలి చేసుకుం టున్నారని రోజురోజుకీ వారిలో ఏకాగ్రత, ఆత్మస్థైర్యం తగ్గిపోతున్నాయని వీటి నుండి యువత బయటపడటానికి ఏకైక మార్గం యోగ అని , అటువంటి యోగాన్ని యువతీ యువకులు ప్రతిరోజు సాధన చేయాలని వారు పిలుపునిచ్చారు, మరి ఒక ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో యోగా క్లాసులు



నిర్వహించాలని విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు యోగా సాధన చేసిన ఎడల విద్యార్థులలో జ్ఞాపకశక్తి, ఆత్మవి శ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు కాకర్ల వెంకటరమణ మాట్లాడుతూ క్రమశిక్షణతో మంచి పౌరులుగా ఎదగటానికి యోగవిద్య ఎంతగానో పడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న అమరావతి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నల్లూరి రాంబాబు మాట్లాడుతూ ఎంతో ప్రాచుర్యం పొందినటువంటి యోగ లో పాల్గొనడం వల్ల ఎటువంటి రుగ్మతలు మన దగ్గరికి రావని వారు తెలియజేశారు, మొదటిగా పాఠశాల వ్యాయామ ఉపా ధ్యాయుడు సి .హెచ్. వి నాగరాజు విద్యార్థిని, విద్యార్థులు కు యోగాసనాలు మరియు ప్రాణయామాలు, ధ్యానం చేయించారు.. ఈ కార్యక్రమంలో అతిథులుగా పెదకూర పాడు మండలవిద్యాశాఖ అధికారి సత్యనారాయణ రావు, పెదకూరపాడు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, పాఠశాలను ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## నూతన పదవులు పొందిన ప్రతినిధులకు సత్కారం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మీడియా ఆర్గనైజేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా లంకేమాల్ల రాంబాబును నియమించామని రాష్ట్ర అధ్యక్షులు కె.గోపి ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గా పనిచేస్తున్న కోటగిరి లక్ష్మణ్ నేషనల్ లీగల్ అడ్వైజర్ గా పదోన్నతి పొందారని పేర్కొన్నారు. నూతన పదవులు పొందిన ఇరువురిని గోపి అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు ఏ. కాళి దుర్గ, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ సైదావలి,సత్తెనపల్లి పట్టణ ఇంచార్జ్ గర్నెపూడి చిన్న తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమర్ధవంతంగా నిర్వహించాం

### పెదకూరపాడు ఆర్‌ఓ కందుల శ్రీరాములు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ప్రతిష్టాత్మకమైన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనియ సం ఘటన జరగకుండా విజయవంతంగా పూర్తి చేశామని పెదకూర పాడు నియోజకవర్గ ఎన్నికల అధికారి కందుల శ్రీరాములు అన్నారు పెదకూ రపాడు లోని మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించినందుకు గాను ఎన్నికల సిబ్బంది ఆరో శ్రీరాములను సత్కరించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద నియోజకవర్గంలో ఒకటైన పెదకూర పా డు నియోజక వర్గంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలలో ప్రశాంతంగా నిర్వహించామన్నారు ఎందుకు సహ కరించిన ఎన్సిసి టీం, ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టర్ ఆఫీసర్లు, క్షేత్ర సాయి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి పెదకూర పాడు తహసిల్దార్ జివిగుంట ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు అనంతరం ఎన్నికల్ల విధుల్లో పాల్గొన్న సిబ్బందిని ఆర్వో శ్రీరాములను సత్కరించారు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ నందు అంత్రర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

నరసరావుపేట , మేజర్‌న్యూస్

జూన్ నెల 21 తేది ప్రపంచ యోగా దినోత్సవముగా ప్రకటంచిన సందర్భముగా ప్రధాని నరంద్ర మోడీ ఆదేశాల మేరకు స్ధానిక కేస్ధనుపల్లి లోని ఈశ్వర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ నందు "అంత్రర్జాతీయ యోగ దినోత్సవము" నిర్వహంచారు. ఈ కార్యక్రమములో విద్యయర్నులు కొని యోగాసనములను మరి టిట యపయోగాలను యోగా రురు శ్రీ ఆర్.ర్జమల్లంగయయమూరి గారు యదయం 11:00 నుండి 01: 00 గంటల వర్కు నేరిపంచార్ని కళాశాల ప్రినిసపాల్ డా. జి. నాగ మలేశ్వర్ ర్జ గారు తెల్లయచేశారు.ఈ కార్యక్రమములో కళాశాల మేనేజింగ్ డైరెకటర్ శ్రీ షేక్ .మస్థిన్ షరీఫ్ గారుమాట్లిడుతూ యోగా స్ధధన, శావస, కదల్లక మరి ధాయనంపై దృష్టట స్ధరించడం, ఒత్తిడిని త్గంచడానికి మరి మొత్ం ఆరోగాయని ప్రోత్సహంచడానికి శ్కివంత్మైన స్ధధనంగా నిరూపంచబడింది అని విద్యయర్నులకు తెల్లపారు .కళాశాల సెక్రటరీ అండ్ కర్నపండంట్ శ్రీ షేక్ . కరీం మొహదిన్ గారు మాట్లిడుతూ ,యోగా అనేది భార్తేశ్ పుర్జత్న సంప్రద్యయం యొకక అమూలయమైన బహుమత్త, ఇది






మనస్సస మరి శ్రీర్ం యొకక ఐకయత్, ఆలోచన మరి చర్య, సంయమనం మరి నెర్వేరుప, మనిష్ట మరి ప్రకృత్త మధయ స్ధమర్సయం, సమగ్ర విధానం అని విద్యయర్నులకు తెల్లపారు .ఈ కార్యక్రమములో ఎన్.ఎస్ .ఎస్ . ఆఫీసర్ హెచ్ .గంగాధర్జ మరియు విద్యార్థి , విద్యార్థినీలు కళాశాల సిబబంది పాల్గొన్నారు.

# 75త్యాళ్లూరు హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవంను ఘనం నిర్వహించారు.యోగాతో శారీరక,మానసిక,ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని,యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని,ఆందోళనను తగ్గించి,వారిని నిరాశ,నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందనీ వక్తలు పేర్కొన్నారు.యోగా ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా వుండేట్లు చేస్తుందని,ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతో సహాయ పడుతుందని ప్రధానోపాధ్యాయులు అన్నపు రెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగాసనాలు, విన్యాసాలు,ఎన్.సి.సి వారు చేసిన ఆసనాలు పలువురిని విశేషంగా ఆకర్షించించాయి.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు అన్నపు రెడ్డి శ్రీనివాస రెడ్డి,పీసి చైర్మన్ జీ.శ్రీనివాస రెడ్డి, ఎన్.సి.సి టీచర్ నాగుల్



మీరా,పీడి అరుణశ్రీ, యోగా ట్రెయినర్ నాగబాబు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న జర్నలిస్టుని ఆదుకున్న అధ్యక్షుడు

మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్

కష్టాల్లో ఉన్న పేద జర్నలిస్టుకు అండగా నిలిచాడు మాచర్ల ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు కొత్త మాసు శ్రీరామ్మూర్తి. వివరాల్లోకి వెళితే కంభంపాడు గ్రామానికి చెందిన కొరటా రాంబాబు అనే జర్నలిస్టు కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తన కాలు పోగొట్టుకొని భార్య, ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని భారంగా లాక్కొస్తున్న తరుణంలో తన భార్యకు ఈమధ్య కాలంలో క్యాన్సర్ వ్యాధి సోకి వైద్య ఖర్చుల కొరకు ఉన్న ఇల్లు కూడా తనకా పెట్టి తినడానికి తిండి లేక బాధపడుతున్న రాంబాబు పరిస్థితి గురించి సాటి విలేకరులు అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఏపీయూడబ్ల్యూజే మాచర్ల అధ్యక్షుడు కొత్త మాసు శ్రీరామ్మూర్తి తన కొడుకు సృజన్ను పుట్టినరోజు సందర్భంగా రాంబాబుకు ఆరు నెలలకు సరిపడా సరుకులు, పదివేల రూపాయల రొక్కము ఇచ్చి ధైర్యం చెప్పారు. ముందు ముందు రోజులలో ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి బాగోలేని విలేకరులకు నేను తోడుంటాను అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన యూనియన్ పెద్దలు భువన్,



మురళి, మాట్లాడుతూ శ్రీరామ్ మూర్తి మాచర్ల నియోజకవర్గానికి అధ్యక్షుడు కావడం విలేకరుల అదృష్టమని, గతంలోనూ కొంతమంది సీనియర్ విలేకరులకు ఆర్థికంగా సాయపడ్డాడని ఇలాంటి అధ్యక్షున్ని మేము ఇంతవరకు చూడలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులందరూ శ్రీరామ్ మూర్తిని నువ్వు నిజంగా శ్రీరాముడువయ్యా అని మెచ్చుకున్నారు.



# కూటమి శ్రేణుల కోలాహలం

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యుడిగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలో కూటమి శ్రేణులు వెంకటేశ్వర థియేటర్ సెంటర్లో కేక్ కటింగ్ నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు కొమర దుర్గారావు, బిజెపి అధ్యక్షుడు ఓర్చు క్రాంతి కుమార్, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, కూటమి శ్రేణుల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని నరసరావుపేట రోడ్డు నందు గల మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనం గా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు యోగ ఆసనాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశ్వర ప్రసాద్, ఏటీపీ రాధా,ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, పిఈటి జోనా నాయక్ యోగా దినోత్సవ ప్రాముఖ్యతను మరియు యోగా వలన ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పలు యోగ ఆసనా ప్రదర్శనలతో అలరించారు.

## పిల్లలను తల్లిదండ్రులే సంరక్షించుకోవాలి



వినుకొండ, మేజర్‌న్యూస్: మైనర్ బాలురు పెట్రోల్ దొంగతనాలకి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జువెనైల్ హోమ్ కి పంపటం జరుగుతుందని పట్టణ సిఐ సాంబ శివరావు హెచ్చరించారు. ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ దొంగతనాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల మేరకు పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఆయన పర్యటించారు.ఈసందర్భంగా స్థానికుల ఫిర్యాదుల మేరకు హనుమాన్ నగర్ లో తిరిగి పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మైనర్ బాలుర తల్లిదండ్రులు తమ పిల్లలను సంరక్షించుకోవాలని, దొంగతనాలకు పాల్పడుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని,పిల్లలు భవిష్యత్తు ని నాశనం చేసుకోవద్దని సూచించరు.అదే విధంగా మైనర్ డ్రైవింగ్ పైన,డ్రంక్ అండ్ డ్రైవ్ పైన ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించరు.ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రంగయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



వినుకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం భవన ఆవరణలో విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కీ.శే అవ్వారు రంగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు అవ్వారు కోటేశ్వరరావు పద్మావతి కుమార్తె కృష్ణకుమారి చేతుల మీదుగా శుక్రవారం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఇచ్చట అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.గత 10 సంవత్సరాలుగా విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర రావు,కాళ్ళ కృష్ణమూర్తి,వైవి సుబ్బయ్య శర్మ,గోపీ చంద్,శర్మ,ఎస్ ఎస్ శాస్త్రి,జి నాగేంద్రుడు,సిహెచ్ సుబ్బా రావు,రాఘవయ్య,సిహెచ్‌వెంకటస్వామి,దీక్షితులు,శంకరరావు పాల్గొన్నారు.

## భాష్యం ప్రవీణ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెద్దకూరపాడు శాసనసభ్యులుగా భా ష్యం ప్రవీణ్ అను నేను ఆంధ్రప్ర దేశ్ శాసనసభలో ప్రమాణ స్వీకా రం చేయటంతో పెదకూరపాడు నియోజకవర్గ పులకరించిపోయింది మొట్ట మొదటిగా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులుగా భాష్యం ప్రవీణ్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని టీవీలో వీక్షించి ఆయన అభి మానులు పెద కూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంబరాలను జరుపు కున్నారు భాష్యం ప్రవీణ్ అను నేను అన్న వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా బాణ సంచులు కాలుస్తూ సంబరాలు అంబరాలు అంటించారు

# నాలుగవ సారి ఎమ్మెల్యేగా యరపతినేని ప్రమాణ స్వీకారం



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భారీ మెజార్టీతో విజయం కేతనం ఎగరేసి చట్టసభల్లో అడుగుపెట్టాడు. గెలుపే ద్యేయంగా ప్రజలతో మమేకమయ్యారు. తన ప్రత్యర్థి కాసు మహేష్ రెడ్డిపై 29,486 ఓట్లుపై భారీ విజయం సాధించారు. ప్రత్యర్థుల కుట్రలపై పోరాడి భారీ మెజార్టీతో ప్రజానాయకులుగా చట్టసభలు చేరారు. యరపతినేని శ్రీనివాసరావు అనే నేను అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన హామీని అమలు చేస్తానని మాటకు కట్టుబడి ఉంటానని ఆయన తెలిపారు. గురజాల ప్రజానీకం పెట్టుకున్న ఆశయాలు ఆశలు సహకారం చేయడం కోసం ప్రజల్లోనే ఉంటానన్నారు. ప్రజాస్వామ్యం స్ఫూర్తిని ఫరిదవిల్లెలా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన ప్రజలను ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. ప్రజలు ఉద్యోగాలు, నిరుద్యోగుల అభిమానులు నాకు విజయానికి కృషి చేసి గెలుపొంది ంచిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఎంతో నమ్మకంగా నియో జవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించారని తనపై పెట్టిన బాధ్యతను ఎంతో కృషితో నిర్వహిస్తానని నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. నియోజ వర్గం అభివృద్ధి పదంలో పాటుపడుతున్నానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తానని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. ఇంటింటికి తాగు నీరు అందజేయడం, పిడుగురాళ్ల పట్టణ ప్రజల చిరకాల కోరిక జానపాడు రోడ్డులో రైల్వే బ్రిడ్జి నిర్మిస్తానని భరోసానిచ్చారు. కూటమి ప్రజల అభివృద్ధిలో భాగస్వామ్యంలో సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం



వినుకొండ, మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి శిక్షకులుగా వెల్లటూరు గ్రామానికి చెందిన లింగరాజు పాల్గొన్నారు.యోగా గురించి ఆసనాలు,ప్రాణాయామం,అష్టాంగ యోగం, ఆసనాలను ప్రజల చేత చేయించారు.ముఖ్యఅతిథిగామాజీ జిల్లా ఉపాధ్యక్షులు చందలూరు సుబ్బారావు పాల్గొని అష్టాంగ యోగ గురించి ఈరోజు జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యతను యోగా చేయవలసిన అవసరాన్ని వివరించారు.అనంతరం యోగ గురువు లింగరాజును పట్టణ ప్రముఖులు దుస్సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు,జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్,జిల్లా కార్యదర్శి శ్రీమతి గొడవర్తి సుజాత,పట్టణ ఉపాధ్యక్షులు గణేష్,గర్రె రామచంద్రరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి కోట వెంకట సుధాకర్,దేసు వెంకట లక్ష్మీనారాయణ,కోశాధికారి దేవతి,చిన్న నరసింహారావు, జక్కా మణికంఠ,కోట సాయి అప్పల రాజా,గర్రె అనిల్,డాక్టర్ గోగినేని సాంబశివరావు,వినుకొండ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,పట్టణ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,విశ్వ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు,పట్టణ ప్రముఖులు మొదలగు వారు పాల్గొన్నారు.

# జేష్ఠమాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీనివాస నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జేష్ఠ మాసం పురస్కరించుకొని శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి నామం ఆకారాన్ని అలంకరించి పూజించారు.స్వామివారికి ప్రీతికరమైన జేష్ఠ మాసం,జేష్ఠ నక్షత్రం ఒకే రోజు కలిసి రావటంతో,ఆలయంలో స్వామివారికి తెల్లవారుజామున నుండే విశ్వక్సేన ఆరాధన తో ప్రత్యేక పూజలు ప్రారంభించారు.అభిషేకంలు,108 కళాశాలతో గుడి ప్రదర్శన,ఆతరువాత తిరుపవడ సేవ,516 సూత పలార్చరా( మామిడి కలయాలతో) విశేష అర్చన,మంత్రపుష్పముతో పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ కుమార్ నిర్వహిచగా, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు జరగగా,అధ్యక్షులు రెడ్డి బంగారయ్య,సెక్రెటరీ అచ్యుత కృష్ణ,ట్రెజరీ కాళ్ళరామ కోటేశ్వరరావు,ద్రోణాదుల వెంటాప్పరావు,గౌరవ అధ్యక్షురాలు జామున ఇందుమతి,కమిటీ సభ్యులకు భక్తులు అభినందించారు.

# సాయి పతాంజలియోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ డే క్లాసులు



వినుకొండ, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా డే సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీలో గల సాయిబాబా గుడి ఆవరణలో సాయి పతాంజలి యోగ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం యోగ డే క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నయోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ కనిగండ్ల అనంత కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఈ ఆవరణలో యోగా నిర్వహిస్తున్నామని ఈ యోగా ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అలానే శరీరము మనసు ఏకీకృతంగా పనిచేస్తాయని అన్నారు.ప్రతిరోజు ఉదయం 6:30 నుండి సూర్య నమస్కారాలు ప్రారంభించి 7:30 వరకు యోగాసనాలు ప్రాణాయామం వేస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే యోగాసనాలు నిర్వహించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పు రావూరి శ్రీనివాసరావు,రెడ్డినగేష్,కాకుమానురాముడు, నరాల శెట్టి శ్రీనివాస్,పి శ్రీనివాసరెడ్డి,ఎం మల్లీ,బింగి.కృష్ణమూర్తి, బి. దుర్గారావు, కే. సీతారామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ఇరుకుపాలెం సెక్టారు పరిధిలోని మాదల గ్రామంలో అంగన్ వాడి కేంద్రం లో ఐదేళ్ళు నిండిన పిల్లలకు "ప్రీస్కూలు గ్యాడ్యుయేషన్ డే" కార క్రమం శుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమం లో అంగన్ వాడి సూపర్ వైజరు డి. జయలక్ష్మి హాజరైనారు పిల్లల యొక్క తల్లులను ఉద్దే శించి మాట్లాడుతూ 3సం. ల నిండిన పిల్లలను తప్పని పరి గా అంగకావాడి కేంద్రానికి పంపించాలని కోరారు- పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్ వాడి కేంద్రాలు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగకవాడి కార్యకర్తలు ఇ. వీరమ్మ, అన్న పూర్ణ అంజుమ్మ, అమరాధి, వీరకుమారి, శాంతి, సుధారాగి ఆయమ్మలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలి

## అధికారులను ఆదేశించిన సిఎస్ నీరబ్‌కుమార్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సురక్షితమైన మంచినీరు సక్రమంగా సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాష్ట్రసచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి నీరబ్ కుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు యంటి.కృష్ణ బాబు,అనిల్ కుమార్ సింఘాల్,ముఖ్య కార్యదర్శులు శశి భూషణ్‌కుమార్‌తో కలసి సీజనల్, డయోరియా వ్యాదులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశమందిరం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలో గత అనుభావాలు దృష్ట్యా మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా నిరంతరం మున్సిపల్ అధికారులు పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. వాటర్ ట్యాంకులను సైతం నిర్దేశిత సమయానికి ఖచ్చితంగా శుభ్రపరుచటం జరుగుతుందన్నారు. సరఫరా చేసే నీటికి అన్ని దశలలో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వైద్యారోగ్యశాఖ, మున్సిపల్, పంచాయితీ, ఆర్ డబ్ల్యుఎస్ అధికారలతో మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ , డయేరియా వంటి వ్యాదులు వ్యాప్తి చెందకుండా పట్టణాల్లో, గ్రామల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా చేస్తున్న నీటిని సోర్స్ వద్ద, కుళాయిల వద్ద, టైల్ ఎండ్ వద్ద శాంపిల్స్ తీసి వైద్యారోగ్యశాఖ, మున్సిపల్, పంచాయితీ అధికారులు సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. నిర్దేశించిన విధంగా ఫలితాలు లేకపోతే వెంటనే సంబంధిత సోర్స్‌ను నిలిపివేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్లకు లీకేజీలు ఎర్పడితే వెంటనే మరమ్మత్తులు చేయాలని, క్లోరినేషన్ సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం సమయంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్యారోగ్య శాఖ తో పాటు పంచాయితీ, మున్సిపల్ అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలపై విద్యాశాఖ ద్వారా విద్యాసంస్థల్లోను, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్ వాడీ కేంద్రాలలో అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి వైద్యారోగ్యశాఖ, స్థానిక సంస్థల అధికారులు కరపత్రాలు ఇతర మాధ్యమాల ద్వారా విస్తృతస్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు.

సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. విజయలక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ లక్ష్మీరాజ్యం, నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాంసుందర్, జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, మున్సిపల్, పంచాయితీరాజ్, వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల కట్టడిపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులను సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నం కావడానికి తాగునీటి సరఫరాలో లోపాలే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మలేరియా సహా వివిధ రకాల అంటువ్యాధుల నివారణ, నీటి ద్వారా సంక్రమిత వ్యాధుల నియంత్రణ, సంసిద్ధతపై మంత్రులు, అధికారులతో చర్చించారు.

## గెలుపుకు సహకరించిన వారికి రుణపడి ఉంటా

నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞుడనై ఉంటానని నరసరావుపేట ఎమ్మెల్యే డా॥చదరవాడ అరవింద బాబు తెలిపారు.ఈ మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ప్రత్యేకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తికి అసామాన్య విజయం అందించేందుకు తోడుగా నిలిచారన్నారు. గెలుపు కోసం తోడ్పాటు అందించిన ప్రతి నాయకునికి నియోజకవర్గ అభివృద్ధితో కృతజ్ఞతలు తెలియజేస్తానన్నారు. రెండు దశాబ్దాలకుపైగా నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలిచిన దాఖలాలు లేవని తెలిపారు. అలాంటి ప్రాంతంలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి, గెలిపించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞుడనని డా॥చదలవాడ తెలిపారు.



## యోగాతోనే ఆరోగ్యకరమైన జీవితం

### ఏపీలోని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ డీ.దుర్గారావ్

### విజ్ఞాన్స్‌లో ఘనంగా 10వ ఇంటర్నేషనల్ యోగా డే ఉత్సవం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆరోగ్యకరమైన జీవితానికి యోగా ఎంతో సహాయపడుతుందని ఏపీలోని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ డీ.దుర్గా రావ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 10వ ఇంటర్నేషనల్ యోగా డేను ఈ సంవత్సరం "యోగా ఫర్ ఉమెన్ ఎంపవర్‌మెంట్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. యోగా డేను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీలోని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ డీ.దుర్గా రావ్ మాట్లాడుతూ ప్రస్తుతం మానసిక ఒత్తిడి, సమస్యలు లేని జీవితం లేదంటే అతిశయోక్తి కాదన్నారు. పని ఒత్తిడి, ఆర్థిక పరమైన సమస్యలు, ఇతర ఇబ్బందుల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రతిరోజు కనీసం ఒక అరగంట అయినా శారీరక శ్రమ చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అందుకు యోగా చక్కని మార్గమని విద్యార్థులకు తెలియజేసారు. చాలా మందికి వారి అస్తవ్యస్తమైన బిజీ జీవితాల నుంచి యోగా ఉపశమనాన్ని ఇస్తుందని పేర్కొ న్నారు. యోగా చేయడం వల్ల శరీరానికి నూతనోత్సాహం కలుగుతుందన్నారు. మనసు, శరీరం, ఆత్మను నియంత్రించడంలో యోగా బాగా సహాయపడుతుందన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఏపీ హైకోర్టు అడ్వకేట్ జీవీఆర్ క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది ఒక శక్తివంతమైన మైండ్‌ఫుల్‌నెస్ సాధనని పేర్కొన్నారు. యోగా ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా ఉండేటట్లు చేస్తుందన్నారు. యోగా చేయడం వల్ల రక్తపోటు అదుపులోకి వస్తుందన్నారు. యోగ శ్వాసక్రియ శక్తిని కూడా మెరుగుపరుస్తుందన్నారు. యోగ సాధన సాగదీసినట్లు అనిపించవచ్చు కానీ శరీరానికి మంచి అనుభూతి అందించి, కదిలే విధానంలో చాలా మార్పు చూపుతుందన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరై ఇండస్ట్రియలిస్ట్ వీఆర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వలన బరువు తగ్గడం, ఒత్తిడిని తగ్గించుకోవడం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులందరూ అష్టాంగ యోగాను త్రికరణ శుద్ధిగా సాధన చేసినట్లైతే మంచి రాజయోగంతో జీవిస్తారని తెలియజేసారు. కార్యక్రమంలో విజయవాడలోని యోగాసన స్పోర్ట్స్ స్టేట్ సెక్రటరీ పీ.ప్రేమ్ కుమార్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడుదాం ఓట్లేసిన ప్రజల ఆశయాలు నెరవేరుద్దాం

### డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తో ఎమ్మెల్యే అరవిందబాబు



నరసరావుపేట మేజర్ న్యూస్: కష్టమైన నష్టమైన పోరాడితే ఫలితం ఎలా ఉంటుందో సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు నిరూపించాయని నరసరావుపేట ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవిందబాబు అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సమయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కాసేపు చర్చించారు. ఐదున్నర ఏళ్లుగా చేసిన పోరాటానికి ఈ రోజు ఫలితం వచ్చిందని తెలిపారు. ఇక నుండి అందరం కలిసి ముందుకు వెళ్దామని,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి సహకారం అవసమన్నారు. గ్రామీణాభివృద్ధి మంత్రిగా తన నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా మార్చేందుకు అండగా నిలవాలని పవన్ కళ్యాణ్‌ను డా॥చదలవాడ కోరారు.

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన గళ్ళా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలిగా గళ్ళా మాధవి శుక్రవారం అసెంబ్లీ భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు. గుంటూరు పశ్చిమ నుండి గెలిచిన గళ్ళా మాధవి రాష్టంలో మహిళా ఎమ్మెల్యేల్లో రెండో అత్యధిక మెజారిటీ సాధించారు. ప్రచార సమయంలోనే చంద్రబాబునాయుడు ప్రశంసలు అందుకున్నారు. చిన్న వయస్సులోనే ఉన్నత స్థాయికి మాధవి ఎదిగారని పలువురు నేతలు ఆమెను ప్రశంసించారు.








# ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గం.. యోగా

**యోగా భారతీయ ఘన వారసత్వ సంపద**

**మానసిక వికాసానికి గొప్ప సాధనాలు యోగా, ధ్యానం**

**యువతతో పాటు ప్రతిఒక్కరూ ఒత్తిడిని అధిగమించేందుకు వీటిని ఆచరించాలి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్ :** మన ఘన వారసత్వ సంపద యోగా ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంజీరోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్.. అనకాపల్లి నుంచి ఎన్నికైన ఎంపీ సీఎం రమేష్‌బీ తిరువూరు, ఎచ్చెర్ల శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, ఎన్.ఈశ్వరరావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్‌బీ ఆయుష్ కమిషనర్ డా. ఎస్‌బీ రాజేంద్రకుమర్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో డా. జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు శరీరం, మనసు దృఢంగా, శక్తిమంతంగా ఉండాలంటారు స్వామి వివేకానంద. శరీరంతో పాటు మనసు శక్తిమంతం కావాలంటే అందుకు ఏకైక మార్గం యోగా అని పేర్కొన్నారు. ఈ ఏడాది యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని.. తొలుత మనల్ని మనం యోగా ద్వారా శరీరాన్ని, మనసును సంస్కరించుకొని తర్వాత సామాజిక శ్రేయస్సుకు కృషిచేయాలన్న గొప్ప సందేశం ఇందులో ఉందన్నారు. ప్రధాని దార్శనికతతో యోగాను విశ్వవ్యాప్తం చేశారని.. మన భారతీయ విశిష్ట సంపద ఫలాలు అందరికీ అందించాలనే భావనతో ఆయన చేసిన కృషి వల్ల నేడు 175కు పైగా దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని.. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమన్నారు. యోగా, ధ్యానం అనేవి ప్రకృతితో మమేకమై మానసిక వికాసానికి తోడ్పడే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. ఆరోగ్యపర, ఒత్తిడి సవాళ్లను ఎదుర్కొనేందుకు ముఖ్యంగా యువత యోగాసనాలను ఆచరించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే యోగా ఔన్నత్యాన్ని వివరించాలన్నారు. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా ఛిద్రమయ్యే పరిస్థితులు రాకుండా ఉండాలంటే యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.



### ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా : ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా సాధన అవసరమని, ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. మన వారసత్వ సంపద అయిన యోగా ఫలాలను మనతో పాటు అందరికీ లభించాలనే గొప్ప ఉద్దేశంతో, వసుధైక కుటుంబం భావనతో ప్రధాని యోగాను విశ్వవ్యాప్తం చేశారన్నారు. శరీరం, మనసు మధ్య సామరస్యంబీ ఆలోచన, చర్య మధ్య సమతుల్యత ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. బీపీ, మధుమేహం వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ)పై విజయం సాధించేందుకు యోగా, ధ్యానం అనేవి గొప్ప మార్గాలని ఎం.టి.కృష్ణబాబు పేర్కొన్నారు.

### దీర్ఘకాలంలో గొప్ప ప్రయోజనాలు : ఎంపీ సీఎం రమేష్

ఎంపీ సి.ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రధాని చొరవ కారణంగా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. పైసా ఖర్చు లేకుండా యోగాసనాల అభ్యసన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. యూట్యూబ్ వీడియోల్లోని యోగా గురువుల మార్గనిర్దేశనంతో ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే యోగా సాధన చేయొచ్చన్నారు. యోగా సాధనతో దీర్ఘకాలంలో మంచి ఫలితాలు ఉంటాయని.. యోగా ఔన్నత్యం గురించి మనం మరో పది మందికి చెప్పాలని ఎంపీ రమేష్ సూచించారు.



### సరైన జీవన మార్గం యోగా : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

కార్యక్రమంలో భాగంగా యోగా విశిష్టతను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివరించారు. నన్ను నేను ఓ ఆరోగ్యవంతమైన ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుకోవడానికి యోగా సరైన జీవన మార్గమని నమ్ముతున్నాను.. నాతోపాటు నా కుటుంబ సభ్యులకు, సమాజానికి యోగాను అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి మనఃస్ఫూర్తిగా ప్రయత్నిస్తాను.. అంటూ జిల్లా కలెక్టర్ డిల్లీరావు కార్యక్రమానికి హాజరైన అతిథులతో సంకల్పం చేయించారు.



### మంతెన సత్యనారాయణరాజు సారథ్యంలో..

వేడుకల్లో భాగంగా ప్రకృతి వైద్యులు మంతెన సత్యనారాయణరాజు సారథ్యంలో యోగాసనాల సాధన జరిగింది. శరీరంలోని ప్రతి అవయవాన్ని ఉత్తేజితం చేసే ఆసనాలను సాధన చేయించారు. వయసుతో సంబంధం లేకుండా రోజూ ఓ గంట పాటు యోగాను ఆచరించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి వేదికపైనా యోగా ఔన్నత్యాన్ని చెబుతుంటారని పేర్కొన్నారు. ఏపీని ఆరోగ్య ఏపీగా మార్చుడానికి యోగా, ధ్యాన సాధన అవసరమని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫార్మసీస్ అండ్ డాక్టర్స్ వెబ్‌సైట్‌ను, ఆశా/ఏఎన్ఎంల కోసం రూపొందించిన శిక్షణ పుస్తకాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కోలవెన్ను ఎంపీపీ పాఠశాల విద్యార్థులు, మంతెన ఆశ్రమ విద్యార్థులు, నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రత్యేక యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వెంకటకృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ అధికారి డా. పి.సుకన్య, వైద్యాధికారులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.











## శారీర మానసిక దృఢత్వానికి యోగా అవసరం

**న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాస బాబు**

**గన్నవరం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గన్నవరం పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో స్ఫూర్తి కుటుంబం, మానవత సేవా సంస్థ, వాకర్స్ అసోసియేషన్, మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గన్నవరం ప్రిన్సిపల్ సివిల్ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు యోగసాధకుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ జీవన విధానంలో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రతి ఒక్కరు యోగా అనుసరించడం ద్వారా శారీరక మానసిక రుగ్మతల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. గొల్లనపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పతాంజలి మహర్షి నుండి శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి వరకు గురు పరంపరలో నిత్య నూతనమై యోగ నేడు సమాజంలో ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగసాధకులుగా తమ దైనందిన జీవితాన్ని ప్రశాంతముగా గడపవచ్చునని ఆయన తెలిపారు. మానవతా స్వచ్ఛంద సంస్థ గన్నవరం నిర్వాహకులు మదుపల్లి బాలకృష్ణ సాధకులకు అన్ని విదాల సౌకర్యాలు కల్పించినందుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. వాకర్ అసోసియేషన్ గన్నవరం, గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు, యోగ సాధకులు, యోగశిక్షకులు స్ఫూర్తి కుటుంబ సభ్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి యోగా గర్వకారణం

**భారతదేశంలో యోగా వేదకాలం నుంచే ఉంది**

**మరుగున పడిన యోగాను మోడీ పునరుజ్జీవింపచేశారు**

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**చల్లపల్లి, జూన్ 21, మేజర్ న్యూస్ :** యావత్ ప్రపంచం యోగా వైపు చూడటం భారతదేశం గర్వించదగిన విషయమని అవనిగడ్డ ఎమ్మెల్యే డా. మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, యావత్ మానవాళికి భారతదేశం అందించిన మహోన్నత యోగాను ఐక్యరాజ్యసమితి గుర్తించటం, ప్రధాని మోడీ చొరవతో ప్రపంచ దేశాలు ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించటం గర్వకారణమన్నారు. శారీరక, మానసిక వికాసం అందించే యోగా భారతదేశంలో వేదకాలం నుంచీ ఉందన్నారు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో యోగాకు ప్రాధాన్యత ఇచ్చారనీ, బౌద్ధ...జైన మతాల్లో గౌతమ బుద్ధుడు, మహావీరుడు యోగాకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కాలక్రమేణా మరుగునపడిన యోగాను ప్రధాని మోడీ పునరుజ్జీవింపచేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా నేర్చుకోవాలనీ, ప్రత్యేకించి పిల్లలకు యోగా నేర్పించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సత్యసాయి ధ్యానమండలి, లంకపల్లి సత్యసేవా యోగమండలి సంయుక్త ఆధ్వర్యంలో యోగా గురువు శ్రీనివాస్ నిర్వహించిన కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు జ్యోతిప్రజ్వలన చేశారు. బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల గిరి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, దాసి సీతారామరాజు, బోలెం రామారావు, గొల్లపూడి రాజేంద్ర, మోహనరావు, పిండి రేవతి, అడపా గురవయ్య, కైతేపల్లి దాస్, బుల్లా కిషోర్, పీవీ. మాధవేంద్రరావు, బోలెం నాగమణిలతోపాటు వివిధ వర్గాల ప్రముకులు, పెద్దలు, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, ధ్యానమండలి సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా ప్రాధాన్యతను శ్రీనివాస్ గురూజీ తెలియచేసి ఆసనాలు, సూర్యనమస్కారాలు వేయించారు.

# జీవాత్మను పరమాత్మతో అనుసరించే ప్రక్రియే యోగా







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా గొప్పతనాన్ని గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రోజు యోగా సాధనతో జీవన విధానం మారుతుంది. ఎటువంటి ఖర్చు లేకుండా హెల్త్, వెల్త్‌ను అందించే ప్రక్రియే యోగా. జీవాత్మను పరమాత్మతో అనుసరించే ప్రక్రియ. మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తూ మానసిక ఆనందాన్ని, శారీరక సంపదనిచ్చే దివ్యౌషధము. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసే ఒక మహోన్నత సాధనం మనిషి మానసిక శారీరక ప్రశాంతతకు ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. యోగా సాధన వలన ఫిజికల్ ప్రాక్టీస్, మెడిటేషన్ రిలాక్సేషన్ ఫిజికల్ హిస్టరీ, బెన్ఫిట్స్ %ు% సైన్స్ ఆఫ్ యోగా, స్పెసిఫిక్ నీడ్, మైండ్ ఫుల్ నెస్, ఆయుర్వేద, హోలిస్టిక్ వెల్ బీయింగ్, పర్సవల్ ట్రాన్స్ ఫర్ మేషన్, ఫిజికల్ హెల్త్, మెంటల్ క్లారిటీ, స్ట్రెస్ రిలీఫ్ పలు విధాలుగా విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే సాధనం యోగా. యోగా చేయడం వల ప్రతి ఒక్కరి జీవన విధానం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీయం యం.మురళి కృష్ణ, ఆర్ఐ జె రాజేష్ బాబు, అకడమిక్ డీన్ కె. రాము తదితర ముఖ్యులు పాల్గొని యోగా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.



# సుధాకర్ ఐడియల్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా డే









**కృష్ణలంక, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కృష్ణలంక సుధాకర్ ఐడియల్ స్కూల్‌లో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ ఐడియల్ స్కూల్ చైర్మన్ సుధాకరరెడ్డి మాట్లాడుతూ యోగాభ్యాసం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు యోగా చేయడం ద్వారా చదువుతో పాటు అనేక ఇతర అంశాలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచవచ్చని చెప్పారు. అంతర్జాతీయ యోగాదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, స్కూల్ ఉపాధ్యాయినులు కనక లక్ష్మి, శ్రీదేవి, సంధ్య, భారతి, గంగ, ఆదిలక్ష్మి, రుక్మిణి, పద్మావతి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

# ఉపాధి హామీ క్షేత్రంలో కూలీల యోగానందం





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** స్వీయ, సమాజానికి యోగా ఇతివృత్తంతో జూన్ 21 శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా యోగా ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు పలు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యోగాసనాల ప్రయోజనాలు గురించి సామాన్య ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం పరిధిలోని పాతపాడు సుబ్బన్న చెరువు వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు యోగాసనాలు అభ్యసించి వేడుకల్లో భాగస్వామ్యులను చేశారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ సునీత మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ పదిలంగా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల శారీరక శ్రమకు యోగా, ధ్యానం తోడైతే శరీరాన్ని నడిపించే మానసిక ఆరోగ్యమూ శక్తిమంతమవుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిషన్ అమృత్ సరోవర్ కింద అభివృద్ధి చేసిన 77 చెరువుల వద్ద యోగా దినోత్సవాన్ని నిర్వహించి కూలీలకు యోగాసనాల పై అవగాహన కల్పించడం జరిగిందని పి డి సునీత తెలిపారు.

# డయేరియా నియంత్రణకు చర్యలు





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో డయేరియా నియంత్రణకు అవసర మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు కలుషితం అయ్యి డయేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కలెక్ట ర్లకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వైద్య, పంచాయితీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విద్య, తాగునీటి సరఫరా విభాగాలు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. పాడైన పైపులైన్లకు మరమ్మతులు చేపట్టాలని, తరచుగా మంచినీటి చెరువులు, ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. డయేరియా వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అంగన్వా డి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి విస్తృత అవగాహన పరచాలని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తరచుగా నీటి నాణ్యతను తనిఖీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు జింక్ మాత్రల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి గీతాబాయి, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్ ఆదేశాలు







**జగ్గయ్యపేట, జూన్ 21, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తో కలసి శుక్రవారం సాయంత్రం జగ్గయ్యపేటలో పర్యటించారు. అధికారులతో కలిసి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో డయేరియా బాధితులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వారితో మాట్లాడి తాగు నీటిని ఎక్కడి నుంచి తీసుకుంటున్నారు? బయట నుంచి ఆహారాన్ని ఏమైనా తీసుకున్నారా? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. సేవలందించే విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం కలెక్టర్ డిల్లీరావు స్థానిక శాసనసభ్యులు, అధికారులతో కలిసి షేర్ మహ్మద్ పేటలో పర్యటించారు. అక్కడి వారికి మంచి నీటి సోర్స్ ఏమిటి? అక్కడ ఉన్న ట్యాంకుకు ఎక్కడి నుంచి నీరు వస్తోంది? తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. ఇప్పటికే పనిచేస్తున్న వైద్య శిబిరానికి అదనంగా పాఠశాలలోనూ వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య పరిస్థితిని బట్టి కేసులను జీజీహెచ్‌కు రిఫర్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా జీజీహెచ్ వైద్యులను అప్రమత్తం చేశారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.







# ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## అదుపులోనే డయేరియా.....





**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పరిసర ప్రాం తాల్లో అక్కడక్కడా డయేరియా కేసులు నమెదు అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారిణి డాక్టర్ యం.సుహసిని, వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ తన బృందంతో ఆయా ప్రాంతాలు హూటాహుటిన అర్ధరాత్రి సందర్శించి డయెరియా వ్యాధి నివారణా చర్యలు చేపట్ట డం జరిగినది. వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. అనుమంచిపల్లి, బూదవాడ, జగ్గయ్యపేట టౌన్, షేర్ మహమ్మద్ పేట నుండి ఒక్కరు లేక ఇద్దరు విరోచనాలతో బాధపడుతున్నారని వారు వెంకట సన్నీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని వారు కూడా క్షేమంగా ఉన్నారని ఎవరు భయపడవలసింది గాని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు. ఈ ఆసుపత్రి లో చికిత్స తీసుకోనుచున్న డయెరియా రోగులు వివిధ ప్రాంతాలకు చెందిన వారిగా తెలియజేసినారు. పరిస్థితులు అదుపులోనే ఉన్నవని తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ పరిస్థితిని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య సందర్శించారు. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ కమిషనర్ పరిస్థితిని ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎమ్. సుహాసిని సందర్శించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.అనిల్ కుమార్., ఏ.ఎన్.ఏంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నుండి రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న కొల్లు రవీంద్ర శుక్రవారం అసెంబ్లీలో ప్రమా ణస్వీకారం చేశారు. కొల్లు రవీంద్ర అనే నేను భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, సభా నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరి స్తానని, సాంప్రదాయాలను గౌరవిస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు.

## రేషన్ డీలర్స్ సమాఖ్య జిల్లా స్థాయి సమావేశం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం మచిలీపట్నంలో కృష్ణాజిల్లా రేషన్ డీలర్స్ సమాఖ్య జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రేషన్ డీలర్స్ నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

**నూతన కార్యవర్గం :** గౌరవ అధ్యక్షులుగా కస్తూరి అప్పారావు-గన్నవరం, అధ్యక్షులు గా ఎంసిహెచ్ కాశీం-కంకిపాడు, ప్రధాన కార్యదర్శి కందుల బాపూజీ- మచిలీపట్నం, కోశాధికారి కామిరెడ్డి నాని-అవనిగడ్డ, ఉపాధ్య క్షులుగా ఘట్టమనేని నాగబాబు-పెనమలూరు, యార్లగడ్డ శ్రీనివాసరావు-మచిలీపట్నం, దారావత్తు హరికృష్ణ-బాపులపాడు, కూలేటి శివయ్య - మోపిదేవి, కార్యదర్శి గా రేమాల మురళి-నాగాయలంక, టి.ఉషారాణి-గన్నవరం, ఇమ్మడి నాగపోతురావు-పెడన లను జిల్లా కార్యవర్గం ఎన్నుకో న్నారు. ఈ సమావేశమునకు 20 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన డీజీపీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) గా బాధ్యతలు స్వీకరించిన సి హెచ్ ద్వారకాతిరుమల రావు ని కృష్ణ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అ స్మి మంగళగిరి డీజీపీ కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## గోల్డ్‌మెడల్ ఓపస్ ప్రైమ్ బీఎల్‌డీసీ ఫ్యాన్‌ల ఆవిష్కరణ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ కంపెనీల్లో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ ఓపస్ ప్రైమ్ బిఎల్ డిసి ఫ్యాన్‌ను విడుదల చేసినట్లు ప్రకటిం చింది. ఈ సరికొత్త సూపర్ డెకరేటివ్ సీలింగ్ ఫ్యాన్ ఆధునిక అలంకరణను సమున్నతం చేయటం మాత్రమే కాకుండా దాని 28 వాట్ బిఎల్ డిసి రాగి మోటర్‌తో సమర్థవంతమైన పనితీరును అందిస్తుంది. ఓపస్ ప్రైమ్ బిఎల్ డిసి ఫ్యాన్‌లోని బిఎల్ డిసి సాంకేతికత సంప్రదాయ ఫ్యాన్ల కంటే 40 శాతం అధిక సమర్థవంతంగా పని చేస్తుంది. దీని సొగసైన మోటర్ డిజైన్, తక్కువ వోల్టేజీల వద్ద కూడా వాంఛనీయ గాలి ప్రవాహాన్ని నిర్ధారిస్తుంది. యాంటీ డస్ట్ ఫీచర్ దుమ్ము చేరడాన్ని నిరోధించడం ద్వారా నిర్వహణ భారంను తగ్గిస్తుంది. ఇది స్వచ్ఛమైన గాలి నాణ్యతకు దోహదపడుతుంది. ఫ్యాన్ ను మరింతగా వినియోగదారులకు అనుకూలంగా, దీర్ఘకాలం పనిచేసేలా చేస్తుంది. అదనంగా, ఇది వేగ స్థాయిలను సూచించే ఆరు ఎల్ఈడి లైట్లను కలిగి ఉంటుంది. ఎక్కడి నుండైనా అనుకూలమైన రీతిలో పనిచేసేలా చేయటం కోసం రిమోట్ కంట్రోల్‌తో వస్తుంది.

# డయేరియా వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు






## విస్తృతంగా స్టాప్ డయేరియా అవగాహన కార్యక్రమాలు
## బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
## నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలి
## అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశాలు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో డయేరియా వ్యాప్తి చెందకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ డయేరియాపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో కలిసి ఎస్.డిల్లీరావు హాజరయ్యారు. అతిసార కేసులు నమోదు కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ మార్గనిర్దేశనం చేశారు. అదే విధంగా జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమంపై సూచనలిచ్చారు. వీసీ అనంతరం కలెక్టర్ డిల్లీరావు జిల్లా వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. పటిష్ట ప్రణాళిక ప్రకారం జిల్లాలో అతిసారం వ్యాప్తి చెందకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డయేరియాపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని.. సురక్షిత తాగునీరు, చేతుల పరిశుభ్రత తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. తాగునీరు సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు నమోదైన చోట మూలాలను గుర్తించి.. సత్వరం పరిస్థితిని చక్కదిద్దాలని స్పష్టం చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఓఆర్ఎస్, జింక్ ప్యాకెట్ల పంపిణీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. చిన్నారులు విషయంలో జాగ్రత్తగా ఉండేలా చూడాలన్నారు. పటిష్ట పర్యవేక్షణ, కార్యాచరణపై దృష్టిసారించాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారుల భాగస్వామ్యంతో ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు/జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించాలని.. అవసరం మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి.. నిరంతర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సమన్వయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు.

# ఫ్లూ వ్యాక్సినేషన్

## వర్షాకాలంలో మీ ప్రియమైన వారికి రక్షణ కవచం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని విజయవాడలో వర్షాకాలం దూసుకుపోతున్నందున ఈ సందడిగా ఉండే నగరంలో ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడం చాలా కీలకం. దట్టమైన జనాభా, శక్తివంతమైన పట్టణ జీవితంతో, విజయవాడ వర్షాకాలంలో అధిక ఆరోగ్య ప్రమాదాలను ఎదుర్కొంటుంది. స్థానిక ఆరోగ్య అధికారుల నుండి ఇటీవలి డేటా ఈ కాలంలో ఫ్లూ కేసులలో గణనీయమైన పెరుగుదలను వెల్లడిస్తుంది, ఇది చురుకైన చర్యల అవసరాన్ని నొక్కి చెబుతుంది.

ఇన్ఫ్లుఎంజా, లేదా ఫ్లూ, వార్షిక దాడి రేటు పెద్దవారిలో 5–10%, పిల్లలలో 20–30%గా అంచనా వేయబడి ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తుంది. పిల్లలు, ముఖ్యంగా 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు, ఫ్లూ యొక్క అధిక భారాన్ని కలిగి ఉంటారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఫ్లూ, తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ల సంభవం గణనీయంగా ఎక్కువగా ఉంది. భారతదేశంలో, అన్ని తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లలో (ఏఆర్ఐఎస్) 5–10% ఫ్లూ దోహదపడుతుంది.

ఇన్ఫ్లుఎంజా వైరస్లు కమ్యూనిటీల్లో విధ్వంసం సృష్టించకుండా నిరోధించడంలో ఫ్లూ టీకా మూలస్తంభంగా పనిచేస్తుంది. రుతుపవనాల ప్రారంభానికి ముందు టీకాలు వేయడం ద్వారా, వ్యక్తులు ఫ్లూ, దాని సంభావ్య తీవ్రమైన పరిణామాలకు వారి గ్రహణశీలతను గణనీయంగా తగ్గించవచ్చు. విజయవాడలోని ఆరోగ్య అధికారులు ఫ్లూ వ్యాక్సినేషన్‌ను ప్రోత్సహించే ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నారు, ఫలితంగా టీకా కవరేజ్ గణనీయంగా పెరిగింది. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) నుండి ఇటీవలి గణాంకాలు ఫ్లూ వ్యాక్సినేషన్ కవరేజీలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తున్నాయి, రేట్లు గత సంవత్సరంలో 25% పెరిగి అర్హత కలిగిన నివాసితులలో 70%కి చేరుకున్నాయి. ఇన్ఫ్లుఎంజా వైరస్ ఏడాది పొడవునా సంభవించవచ్చు కానీ చాలా భౌగోళిక ప్రాంతాలలో ప్రత్యేక శిఖరాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో, సాధారణంగా రెండు శిఖరాలు ఉంటాయి: ఒకటి శీతాకాలంలో (జనవరి నుండి మార్చి వరకు), రెండవది రుతుపవనాల తర్వాత (ఆగస్టు నుండి అక్టోబర్ వరకు). దక్షిణ భారతదేశంలో, అక్టోబర్, నవంబర్ మధ్య ఇన్ఫ్లుఎంజా గరిష్ట స్థాయికి చేరుకుంటుంది.

మహిళలు, పిల్లల కోసం అంకురా హాస్పిటల్‌లో, విజయవాడలోని మా కమ్యూనిటీ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క కీలక పాత్రను మేము గుర్తించాము. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు ముఖ్యంగా ఫ్లూ ప్రభావానికి గురవుతారు, ఈ జనాభాను రక్షించడంలో టీకా ప్రయత్నాలు కీలకం. ఇన్ఫ్లుఎంజా వైరస్ యొక్క నాలుగు జాతుల నుండి రక్షించే క్వాడ్రివాలెంట్ ఫ్లూ వ్యాక్సిన్, 6 నెలల నుండి 35 నెలల వయస్సు గల పిల్లలలో మితమైన, తీవ్రమైన ఫ్లూకి వ్యతిరేకంగా 63% సామర్థ్యాన్ని, ఫ్లూకి వ్యతిరేకంగా 50% సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

టీకా పద్ధతులపై సలహా కమిటీ (సీవీఐపీ) 6 నెలల నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ, అలాగే దీర్ఘకాలిక గుండె, ఊపిరితిత్తులు లేదా ఇతర ఆరోగ్య పరిస్థితులతో బాధపడుతున్న వ్యక్తులకు ఫ్లూ వ్యాక్సినేషన్‌ను సిఫార్సు చేస్తుంది. సరైన రక్షణను నిర్ధారించడానికి ఫ్లూ సీజన్ ప్రారంభానికి 2–4 వారాల ముందు టీకాలు వేయడం మంచిది. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రతి సంవత్సరం ఫ్లూ వ్యాక్సినేషన్‌ను సిఫార్సు చేసింది. ఫ్లూ టీకా కోసం కనీస వయస్సు 6 నెలలు, 9 సంవత్సరాల వరకు 4 వారాల విరామంతో 2 మోతాదులు, 9 సంవత్సరాల తర్వాత ఒకే మోతాదు ఇవ్వాలి. విస్తృతమైన ఫ్లూ రోగనిరోధక శక్తిని నిర్ధారించడం ద్వారా, మేము ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలపై భారాన్ని తగ్గించడమే కాకుండా అంటు వ్యాధులకు వ్యతిరేకంగా బలమైన సమాజ స్థితిస్థాపకతను పెంపొందించుకుంటాము.

ముగింపులో, విజయవాడ రుతుపవనాల కోసం సిద్ధంగా ఉన్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ఒక క్లిష్టమైన ప్రజారోగ్య వ్యూహంగా ఉద్భవించింది. టీకా సంస్కృతిని పెంపొందించడం ద్వారా, దాని ప్రయోజనాల గురించి అవగాహనను పెంపొందించడం ద్వారా, కాలానుగుణ ఫ్లూ, దాని సంబంధిత సమస్యలకు వ్యతిరేకంగా మన నగరాన్ని బలోపేతం చేయవచ్చు. ఈ వర్షాకాలంలో ఆరోగ్యవంతమైన, మరింత దృఢమైన విజయవాడ కోసం మన నిబద్ధతతో ఐక్యంగా ఉందాం.

**డాక్టర్ ఇందు శ్రీ సత్తి, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, పీడియాట్రిషియన్ ద్వారా అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్, విజయవాడ**

ICICI PRUDENTIAL
LIFE INSURANCE

## ఐప్రొటెక్ట్ స్మార్ట్ టర్మ్ ప్లాన్‌పై మహిళలకు లైఫ్ టైమ్ డిస్కౌంట్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అత్యధికంగా అమ్ముడవుతున్న తమ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఐప్రొటెక్ట్ స్మార్ట్ కోసం చెల్లించే మొత్తం ప్రీమియంలపై మహిళలకు ప్రత్యేకంగా 15 శాతం లైఫ్ టైమ్ డిస్కౌంటును అందిస్తున్నట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. అంతేగాకుండా ఉద్యోగం చేసే మహిళలకు తొలి ఏడాది ప్రీమియంపై అదనంగా 15 శాత డిస్కౌంటును కూడా అందిస్తున్నట్లు తెలిపింది. తమకు, తాము ఎంతగానో ప్రేమించే కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రతను అందించడంలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ఇది తోడ్పడగలదని సంస్థ పేర్కొంది.

## బిగ్ గయ్స్ వింగ్స్ అండ్ మోర్ రెస్టారెంట్ ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలో మొట్టమొదటి బిగ్ గయ్స్ వింగ్స్ అండ్ మోర్ రెస్టారెంట్ ను ఆ సంస్థ సీఈఓ బిరాజ రౌత్ లాంఛనంగా ప్రారంభించారు. చికెన్ ప్రియులకు చవులూరించే రుచికరమైన ఫ్రైడ్ చికెన్ తమ వద్ద లభిస్తుందని ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురునానక్ కాలనీలో నూతనంగా ఈ బిగ్ గయ్స్ వింగ్స్ అండ్ మోర్ రెస్టారెంట్ నూతనంగా ఏర్పాటు చేశారు. నవీన్ బాబు గోరంట్ల, బండ్ల నిరంజన్ బాబు, విన్నకోట రాజ్ కుమార్ ఈ ముగ్గురు సంయుక్తంగా కలిసి ఈ రెస్టారెంట్ ను లాంఛనంగా ప్రారంభించారు. బిగ్ గయ్స్ సంస్థ సీఈవో బిరాజ రౌత్ లాంఛనంగా ప్రారంభించి డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బిగ్ గయ్స్ వింగ్స్ అండ్ మోర్ రెస్టారెంట్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పలు రాష్ట్రాలలో తమకు శాఖలు ఉన్నాయని ఆంధ్ర రాష్ట్రంలో కూడా తమ శాఖలను విస్తరించాలని ఉద్దేశంతో ఇక్కడి నుంచి తమ వ్యాపార లావాదేవీలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రానున్న రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో 25 శాఖలు ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన వివరించారు. అనంతరం బిగ్ గయ్స్ డైరెక్టర్లు నవీన్ బాబు గోరంట్ల, బండ్ల నిరంజన్ బాబు, విన్నకోట రాజ్ కుమార్ మాట్లాడుతూ, నగర ప్రజలు తమ రెస్టారెంట్స్ కు విచ్చేసి చికెన్ ఐటమ్స్ టేస్టు చేసి తమను ఆదరించాలని వారు కోరారు.

## పట్టణ ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన డీయంహెచ్ఓ



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో డయేరియా కేసులు నమోదు కావడంతో ప్రభుత్వ వైద్యశాలను యన్.టి.ఆర్ జిల్లా డియంహెచ్ఓ డా సుహాసిని ఆకస్మిక తనిఖీలు చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ, నియోజకవర్గ గ్రామాలలో కొన్ని ప్రాంతాలలో ఒక్కటి, రెండు డయేరియా కేసులు నమోదు అవుతున్నాయని ఆమె తెలియజేశారు. ఈ కేసులలో పానిపూరి,బయట హోటల్స్ లలో చికెన్ బిర్యానీలు, తిను బండారాలు తిన్నడం మూలానా, కొన్ని ప్రాంతాలలో త్రాగునీరు కలుషితం అవ్వడం, ఉష్ణోగ్రతల తేడాలు రావడం మూలానా వాంతులు,విరోచనాలతో డయోరియా కేసులు నమోదు అవుతున్నాయని ఆమె తెలియజేశారు.ప్రజలు త్రాగునీరుని కాచి చల్లార్చిన నీటినే త్రాగునీరుగా వాడుకోవాలని,బయట తినుబండారాలను పూర్తిగా వదిలేసి,ఇంట్లో వండుకున్న వంటలను తిన్నాలని ఆమె అన్నారు.ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు.ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ప్రభుత్వ వైద్య శాలలో డాక్టర్ ని సంప్రదించి, డాక్టర్ సూచనల మేర వైద్యం తీసుకోవాలని ఆమె తెలియజేసారు.ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు డయేరియా నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ, బూచవరం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఉపశమనం





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** యోగాతో మానసిక ఉపశమనం లభిస్తుందని, శరీరాన్ని మనసును అను సంధానం చేసే చక్కని ప్రక్రియ యోగా అని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన యోగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లతో కలిసి యోగా డే కార్యక్రమంలో మంత్రి పాల్గొని యోగాసనాలు ప్రాక్టీస్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం మన పూర్వీకులు మనకు అందించిన ఒక గొప్ప వరం యోగ. మన జీవన విధానంలో యోగాను అలవర్చుకొని పాటిస్తే ఆరోగ్య సమస్యలతో పాటు మానసిక రుగ్మతలు తొలగించుకుని ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని అన్నారు. యోగ విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లడానికి యోగ కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుందని స్పష్టం చేశారు. 2014లో నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో పెట్టి యోగాను ప్రపంచవ్యాప్తం చేశారని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపురావడానికి ఇది దోహదం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు జీవన విధానంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని సూచించారు. యోగా దినోత్సవం మన వారసత్వ సంపద గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే మహా సంకల్పం అన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగ ఒక గొప్ప ఆరోగ్య సాధనం అన్నారు. కోవిడ్ అనంతర పరిస్థితులు మన జీవన శైలిలో మార్పులు కారణంగా మన ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలికి యోగ దోహదం చేస్తుందన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాచీన కాలం నుండే యోగా మన సంస్కృతిలో భాగం అన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యోగాను ఆరోగ్య సాధనంగా మలుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు, ఏఎస్పి లు జి. వెంకటేశ్వర రావు, ఎస్‌విడి ప్రసాద్, కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ బి.కల్పన కటాక్షం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, చీఫ్ కోచ్ ఝాన్సీ, తాసిల్దారు తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.






## గౌతమ మోడల్ స్కూల్‌లో యోగా డే



**నందిగామ, జూన్ 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేటలోని గౌతమ మోడల్ స్కూల్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో ప్రపంచ యోగా డేను నిర్వహించారు.విద్యార్థులకు యోగ వలన జరిగే ఉపయోగాల గురించి వివరిస్తూ యోగా చేయడం ఆరోగ్యకరం అని చెప్పారు.యోగ గురువులైనటువంటి కిలారు ప్రసాదు దంపతులను గౌతమ మోడల్ స్కూల్ యాజమాన్యం వారు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## యోగా వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం





**పెడన మేజర్ న్యూస్:** యోగా వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుందని విద్యార్థులకు యోగ ఎంతో అవసరమని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె సి ఎస్ వి రామారావు అన్నారు. ఈ మేరకు తమ కళాశాలలో ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన యోగా శిక్షకులు మచిలీపట్నం మద్దాల చింతయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత తద్వారా విద్యార్థులు చదువుకోడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుందని యోగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని తద్వారా విద్యార్థులు ఆయురారోగ్యాల్ని కాపాడుకోవచ్చని ఆకాంక్షను తెలియజేశారు. తదుపరి మరోక యోగా శిక్షకులు శీలం రమేష్ విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలను చేయించి వాటి యొక్క విశిష్టతను తెలియజేశారు. అనంతరం యోగా శిక్షకులను కళాశాల అధ్యాపకులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరి శెట్టి నాగరవి, అధ్యాపకులు రూపా నాగశ్రీ, శ్రీను బాబు, వెంకన్న, సైదా, నిరంజన్, గంగాధర్, గిరి,రాజ్యలక్ష్మి, మధులత రాజ్యలక్ష్మి, దుర్గ, శిరీష పాల్గొన్నారు.



## చైతన్య క్యాంపస్‌లో ఘనంగా యోగా దినోత్సవం

**నందిగామ, జూన్ 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని చైతన్య ఏసీ క్యాంపస్ ఐఐటి నీట్ అకాడమీలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల డైరెక్టర్ అమరనేని కార్తీక్ మాట్లాడుతూ యోగా అనేది నిత్యజీవితంలో ఒక భాగం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్యం తర్వాతే ఏదైనా అని మంచి చదువుకి, ర్యాంకుల సాధనకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవం తెలియజేశారు. సంస్కృత అధ్యాపకులు తోటకూర కోటేశ్వరరావు విద్యార్థులకు యోగా గురించిన మరిన్ని విషయాలు తెలియజేసి విద్యార్థుల చేత ధ్యానం, యోగాసనాలు చేయించారు. కళాశాల డైరెక్టర్ అమరనేని శాంతి ప్రత్యూష మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు కనీసం ఒక పది నిమిషాలు అయినా యోగా సాధన చేయాలని తద్వారా మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక ఆరోగ్యం కలుగుతుందని ముఖ్యంగా విద్యార్థినులు యోగా పై దృష్టి పెడితే శరీరంలో జరిగే అనేక మార్పుల వల్ల కలిగే బాధలనుంచి విముక్తి కలిగించుకోవచ్చని విద్యార్థులంతా యోగాను జీవితంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**వత్సవాయి జూన్ 21 మేజర్ న్యూస్:** మండలంలో చిన్నమోదుగుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వీయ, సమాజానికి యోగా ఇతివృత్తంతో జూన్ 21 శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యంద్రాతి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగా ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు పలు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా యోగాసనాల ప్రయోజనాలు గురించి బాల్య దశలోనే విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో యోగాసనాలు ప్రాముఖ్యత తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ పదిలంగా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. శారీరక శ్రమకు యోగా, ధ్యానం తోడైతే శరీరాన్ని నడిపించే మానసిక ఆరోగ్యము అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు యంద్రాతి మల్లేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు జయశ్రీ, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వ్యక్తి సమాజ వికాసానికి యోగ ఎంతో ఉపయోగం అని కృష్ణాజిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యా శాఖధికారి పి బి సాల్మన్ రాజు అన్నారు. స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా పి బి సాల్మన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ శారీరక మానసిక ఒత్తిడి నివారణ కు యోగ ఎంతో దోహద పడుతుంది అని అన్నారు. కార్యక్రమం కు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ అయినంపూడి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి మన దేశం ఇచ్చిన కానుక యోగ అన్నారు. బాలికలు చిన్న నాటి నుండి యోగ చేయడం వలన ఆరోగ్య సమస్యలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమం లో యోగ రెడ్ ప్రసాద్, రాజకుమారి, రేఖ, విజయలక్ష్మి, వరలక్ష్మి, నర్మదా, నాంచారయ్య తదితరులు విద్యార్థుల కు యోగ పై అవగాహనా కల్పించి వారితో యోగ ఆసనాలు చేయించారు.




## యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎపిఆర్ ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ ఎ.పి. ఆర్.ఎస్ విద్యార్థులతో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.టి.పి కుమార్ ఆద్వర్యంలో గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్లే కార్డులు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో కుమార్ మాట్లాడుతూ మన పూర్వికులు, పెద్దలు, యోగులు, మునులు, ఋషుల సూచనలతో కుటుంబంలో పెద్దలతో పాటు చిన్నారులు కూడా యోగాలో శిక్షణ తీసుకుని మెలకువలు తెలుసుకుంటూ యోగా సాధన చేస్తూ పలు రకాల రుగ్మతలను పోగొట్టుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నారు. యోగాసనాల వల్ల ఆరోగ్య సంజీవనిగా యోగాను ప్రపంచానికి మన భారతీయులే పరిచయం చేశారన్నారు. మన దేశంలో యోగాపై విస్తృత ప్రచారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని యోగా యొక్క ప్రాధాన్యతను వివరిస్తున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం కొంత సమయం కేటాయించి యోగాసనాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటూ అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ప్రతి రోజు కొద్ది సమయం యోగాకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటి వీరకుమార్, ఎన్‌సిసి 16వ బెటాలియన్ విద్యార్థులు, తదితరులు పాల్గొని అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## పలు సమస్యలపై చర్చ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌ను కోడూరు మాజీ జడ్.పి.టి.సి బండే శ్రీనివాసరావు ఆద్వర్యంలో పలు సమస్యలపై కూటమి నేతలు చర్చించారు. శుక్రవారం ఉదయం మండలి బుద్ధప్రసాద్ ఈ పర్యాయం మొట్ట మొదటి సారిగా శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం శాసన సభలో అడుగు పెడుతున్న సందర్భంగా శుక్రవారం మండలి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గోగినేని సోమశేఖర్‌రావు, పిండి మల్లిఖార్జునరావు, తోట రాంబాబు, ఉల్లి శేషగిరి, వేములపల్లి శ్రీ కృష్ణ, వేములపల్లి రాజేష్, జరుగు సుధాకర్, తుంగల రాజేష్, బచ్చు వెంకటేష్, రమణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## డీ.ఈ.ఓ తాహెరా సుల్తానాకు సత్కారం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానాను శుక్రవారం బి.సి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం మాట్లాడుతూ గతంలో ప్రైవేటు పాఠశాలల దోపిడిని అరికట్టాలని, తద్వారా విద్యార్థుల మనోభావాలు దెబ్బ తినకుండా కాపాడాలని డి.ఇ.ఓ కి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. దీనిపై తక్షణమే స్పందించిన డీ.ఈ.వో తమ దృష్టికి వచ్చిన సంబంధిత అంశాలను పరిశీలించి సమస్యల నివారణ దిశగా చర్యలు తీసుకోవాలని డి. వై. ఈ. ఓ, ఎం. ఈ. ఓలకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో డీ.ఈ.ఓ తాహెరా సుల్తానాను బీ.సీ సంఘం తరఫున పుష్పగుచ్ఛాలతో సత్కరించడం జరిగిందని సుబ్రమణ్యం తెలిపారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎస్.వి.ఎల్ విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో విద్యార్థులతో దుట్టా యోగాసనాలు చేయించి మాట్లాడారు. భారతీయ సంస్కృతి జీవన విధానంలో అంతర్భాగం అయిన యోగాతో మానసిన ప్రశాంతతో పాటు ఆరోగ్యం కూడా బాగుండి సంజీవనిలా పనిచేస్తుందన్నారు. పురాతన కాలం నుండి యోగాకు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉందని, ఆధునిక జీవన శైలితో ఎన్నో రకాల అనారోగ్య సమస్యల నుండి విముక్తి లభించడానికి యోగాని చాలా తేలికైన మార్గం అన్నారు. యోగాసనాలతో నిత్య యోగ సాధనతో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని అన్నారు. చక్రాసనం వంటి యోగాసనాలతో మానవ శరీరంలోని ప్రతి అవయవాన్ని ఉత్తేజపరచడానికి ఉపయోగించే సాధనాలుగా మన పూర్వికులు, ఋషులు పలు గ్రంధాల్లో పేర్కొన్నట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21 న యోగా దినోత్సవంగా నిర్వహిస్తున్నారని, ప్రపంచ దేశాల్లో యోగా సాధన రోజు రోజుకి పెరుగుతున్న సమయంలో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 లో యోగాను ప్రపంచ దినోత్సవంగా జూన్ 21న ప్రతిపాదనపై ఆమోదం తెలిపినట్లు చెప్పారు. దీనితో ఆరోగ్య సంజీవనిగా యోగాను యోగాసనాలు వేస్తూ ప్రకృతి ప్రసాదించిన వరంగా యోగాసనాలు ప్రతి ఒక్కరూ చేస్తూ యోగా ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి నాగేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని మీడియా ముందుకు వచ్చిన దళిత మహిళ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామానికి చెందిన దళిత మహిళను భోగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోర్ల రామకృష్ణ మాదిగ ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేశాడని, మహిళకు కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని మీడియా ముందు వేడుకున్నారు. ముదునూరు ఝాన్సీ ని ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేసి రెండు నెలల గర్భవతులు చేయగా ఆవిడ పెద్దల సమక్షంలో న్యాయం చేయమని కోరగా రామకృష్ణ అక్క బావలు పెళ్లి చేస్తామని నమ్మించి గర్భం తీయించి అనంతరం నీకు నాకు ఎలాంటి సంబంధం లేదు అనటంతో పెద్దలను చల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో చల్లపల్లి సిబిఎన్ చర్చిలో పోలీసువారి సమక్షంలో వివాహం నిర్వహించారు. మూడు నెలలు సాగిన కాపురం అత్తవారి దగ్గర నుండి చదువు నిమిత్తం దాదాపు 70.000 రూపాయలు డబ్బు తీసుకుని వారంలో ఒకరోజు అత్తవారింటికి వచ్చి వెళుతూ ఇప్పుడు నువ్వు ఎవరో నాకు తెలియదు నువ్వు మాదిగ కులానికి చెందిన దానివి నేను గౌడ కులం చెందిన వాడిని నాకు నీకు సంబంధం లేదని అంటు దిక్కు ఉన్న వాడికి చెప్పుకో అనగా ఝాన్సీ పోలీసులను ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్లో పెద్దలను తీసుకొని వచ్చి మచిలీపట్నం దిశా పోలీస్ స్టేషన్ లో తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పగా మీ కేసు తర్వాత చూస్తానని పోలీసు వారు ప్రక్కన పెట్టారు. తనకు న్యాయం చేయాలని ఝాన్సీ మీడియా ముందుకు వచ్చినది. దళిత హోంశాఖ మంత్రి ఉన్న ఈ ఆంధ్రప్రదేశ్లో దళిత మహిళకు ఇంత అన్యాయం జరగటం ఇలాంటి దుర్మార్గుడైన రామకృష్ణ పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. తననూ తన భర్తను కలపాలని తన ప్రాధేయపడుతున్న ముదునూరు ఝాన్సీ దీనిపై ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్య తీసుకుంటారో వేచి చూడాలి. దిశా పోలీస్ స్టేషన్లోనే మహిళకు న్యాయం జరగకపోతే ఇంకెక్కడ జరుగుతుంది అని మా కులానికి చెందిన మహిళా హోం మంత్రి మాకు న్యాయం చేయాలని మీడియా ముందు వేడుకున్నారు.



## దివిసీమలో సంబరాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ నాల్గోవ పర్యాయం శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూటమి నేతలు దివిసీమలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం అమరావతిలో నియోజకవర్గ శాసనసభ్యునిగా మండలి బుద్ధప్రసాద్ ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో దివిసీమ వ్యాప్తంగా ఒకేసారి పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీను ఆద్వర్యంలో స్టేట్ బ్యాంక్, డిఎస్పీ రోడ్డు సమీపంలో టపాసులను పేల్చి మిఠాయిలను పంచి సంబరాలు జరపడంతో కూటమి నేతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతానికి తరలివచ్చి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం 10 సంవత్సరాలుగా రాజధాని లేని రాష్ట్రంగా ఉందని, నేడు నాల్గోవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉపముఖ్యమంత్రిగా జనసేన పార్టీ అధినేత కొనిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందని, వారి ఆశీసులతో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆద్వర్యంలో అభివృద్ధిలో అవనిగడ్డ ముందుకు వెళ్తుందన్నారు. పేదలు, బడుగులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దుతారని చట్టసభల్లో ప్రజలకు రాష్ట్ర భవిష్యత్తుకు మంచి చేకూరే నిర్ణయాలు తీసుకుంటారని ఆశీస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, మాచవరపు ఆదినారాయణ, మైలా హరిబాబు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

## కార్డు దారులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రేషన్ కార్డు దారులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్‌ను కోడూరు మండలం రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రేషన్ డీలర్ల సమస్యలను మండలి అడిగి తెలుసుకున్నారు. ఎం.డి.యు ఆపరేటర్లపై త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని మండలి చెప్పారు. కాతా విషయంలో జరుగుతున్న సమస్యలను మండలి దృష్టికి రేషన్ డీలర్లు తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మండలి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కూడా కార్డుదారులకు అందించాల్సిన నిత్యవసర వస్తువులను అందించే విధంగా రేషన్ డీలర్లు వ్యవహరించాలని కార్డుదారులతో సామరస్యంగా మెలుగుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మండలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ సంఘ అధ్యక్షులు కంచర్ల సంగీతరావు, జోన్నా సీతారామయ్య, కొండవీటి సురేష్, దాసరి వెంకట రమణ, ఇమ్మడి రాంబాబు, లంకె రమేష్, సుబ్బారావు, మెండు రవితేజ, అప్పికట్ల శివకృష్ణ, కోడూరు వెంకటేశ్వరరావు, బుర్రా వీరాంజనేయులు, గోపిలతో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# డయేరియా బారిన పడ్డ బాధితులకు పరామర్శ

జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : పట్టణంలో గత కొన్ని రోజులుగా ప్రమాదకరమైన వాంతులు, విరోచనాలతో డయేరియా కేసులు ఎక్కువ మంది ప్రభుత్వ హాస్పిటల్‌లో చేరి వైద్యం చేయించుకుంటున్నారు. జగ్గయ్యపేట పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో డయేరియా బారినపడిన రోగులను సిపిఐ పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ లు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ, నియోజకవర్గం పలు గ్రామాలల్లో కలుషిత నీళ్ళు త్రాగడం ద్వారా ప్రజలు కొంతమంది ప్రజలు డయోరియా భారినపడుతున్నారన్నారు.ఇప్పటికే ప్రభుత్వ వైద్యశాలలో జగ్గయ్యపేట పట్టణం,బూదవాడ,షేర్ మహమ్మద్ పేట,వత్సవాయి,ముక్కపేట పలు గ్రామల ప్రజలు డయోరియా భారినపడిన వారు వైద్యం చేయించుకుంటున్నారన్నారు.డయోరియా మహమ్మారి రోగానికి గురైన మరికొందరు విజయవాడ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకుంటున్నట్లు సమాచారం.ఈ డయోరియా మహమ్మారి నుండి ప్రజలను కాపాడాలంటే తక్షణమే మున్సిపాలిటీ,పంచాయతీలు పారిశుధ్యం



నిర్వహణలో భాగంగా యుద్ధప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మహ్మద్ అసదుల్లా,సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావు,ఏవైయఫ్ నియోజకవర్గ అధ్యక్షులు యండ్రపల్లి బాను తదితరులు పాల్గొన్నారు.

# బేషరతు మెడికల్ క్యాంప్ నిర్వహించాలి

జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : మండలంలోని డయేరియా తో బాధపడుతున్న ప్రజలకు వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని మండల సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. రూరల్ మండలంలోని షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు, జయంతిపురం, రామచంద్రుని పేట గ్రామాలతో పాటు జగ్గయ్యపేట పట్టణం లో ప్రజలు వాంతులు, విరేచనాలు, డయేరియాతో బాధపడుతున్నారని కాబట్టి ఆయా గ్రామాల్లో, పట్టణంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల ప్రజలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, జె వెంకట్రావులు డిమాండ్ చేశారు. షేర్ మహమ్మద్ పేట మోడల్ కాలనీ లో వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న గడ్డం సోములు ను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి రమేష్ కు వినతి పత్రం అందజేశారు. సిపిఎం పార్టీ నాయకులు మండల అభివృద్ధి అధికారి రమేష్, బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సుమారు 10 మంది డయేరియాతో బాధపడుతున్నారని, వీరిలో కొంతమంది ఖమ్మం, విజయవాడ, జగ్గయ్యపేట హాస్పటల్ లకు వెళ్లి చికిత్స పొందుతున్నారు



అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యని మెరుగుపరచాలని డ్రైనేజీ కాలువలు తీయాలని ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి డయేరియా పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు అంతే కాకుండా గ్రామంలో డయేరియా ప్రబలటానికి గల కారణాలను అన్వేషించాలని గ్రామంలో ఉన్నటువంటి నీళ్లను పరీక్షలకు పంపాలని డిమాండ్ చేశారు.



## రేషన్ బియ్యం రీ సైకిలింగ్ జరిగితే కఠిన చర్యలు

చల్లపల్లి, జూన్ 21, మేజర్‌న్యూస్ : రేషన్ బియ్యం రీ సైకిలింగ్ జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి పార్వతి హెచ్చరించారు. శుక్రవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్వో మాట్లాడుతూ, రేషన్ సరఫరాపై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల నిరంతర నిఘా వేస్తామన్నారు. డోర్ డెలివరీ ఆటోలో ఉన్న సరుకు, ఈ పోస్ యంత్రంలో ఉన్న సరుకు లెక్కలు సమానంగా ఉండాలనీ, ఏమాత్రం తేడా వచ్చినా చర్యలు తీసుకుంటామన్నారు. కార్డుదారుల వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. రేషన్ డీలర్లపై, ఎండీయూ ఆపరేటర్లపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందిస్తామని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ బి. సుమతి, పీడీఎస్ డీటీ వెంకటేశ్వరరావు, ఇన్చార్జి ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

# కొల్లూరికి జాతీయ అవార్డుల ప్రధానం



పెదన, జూన్ 21, మేజర్‌న్యూస్ : పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు జాతీయ అవార్డుల ప్రధానం జరిగింది. ఈ మేరకు విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాపౌర గ్రంథాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో అమర జీవి పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులను డా. కొల్లూరి చిన్నా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వస్త్ర కిరీటం, శ్యాలువాతో సత్కరించి ప్రశంసా పత్రంతో పాటు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును ఆయన పుట్టిన జిల్లా అయిన నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కోరుచూ ఆంధ్రప్రదేశ్ లో 1985 సంవత్సరం పెదన నుండి ఉద్యమానికి నాంది పలికి ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ప్రథమ వ్యక్తి డా. కొల్లూరి చిన్నా అని అన్నారు. 2002 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ ప్రకటించే సమయానికి ఆంధ్రప్రదేశ్లో కొనసాగుతున్న ఏకైక నిరాహార దీక్ష శిబిరం పెదనలో డా.కొల్లూరి చిన్నా ఆధ్వర్యంలో కొన సాగడం విశేషం అని భావిస్తూ అందుకు పొట్టి శ్రీరాములు అవార్డును, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందిస్తూ బాధిత ప్రజలకు అండగా నిలిచి, ఉద్యమాలతో వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వారి సమస్యలు పూర్తిగా పరిష్కరించిన విషయాలను పరిగణలోకి తీసుకొని అల్లూరి సీతారామరాజు అవార్డును అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి కంచర్ల అచ్యుతరావు ఆత్మీయ అతిథులు డా. దాడి సత్యనారాయణ, చంబూరి చంద్రమౌళి విశిష్ట అతిధులు దుగ్గివలస దివాకర్, కుమార్ నాయక్, నందవరపు సోములు ప్రియ అతిధులు బొమ్మిడి సత్యనారాయణ, సన్ మూర్తి, పి టి మాధవ్, ఆకుల గణేష్ ప్రత్యేక ఆహ్వానితులు కర్రీ సత్యనారాయణ, పి శ్యాం కుమార్, తిలక్ పట్నాయక్ ప్రోగ్రాం నిర్వాహకులు పీ ఏ భాస్కరరావు, విశాఖపట్నం ఆర్యవైశ్య ప్రముఖులు కొల్లిపర కిషోర్ తదితరులు పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు అవార్డుల గ్రహీత డా కొల్లూరి చిన్నా ను అభినందిస్తూ సత్కరించారు.



## భావిభారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం ఉల్లిపాలెం ఎంపిపి స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న స్కూల్ పిల్లలకు ఎన్ఆర్ఐ వర్రే శివ సహకారంతో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పిల్లలకు బుక్స్, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను తమ సొంత పిల్లలు గా భావించి వారికి అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని తెలిపారు. అక్షరజ్ఞానంతోపాటు లోకజ్ఞానం సమాజం పట్ల అవగాహన చిన్ననాటి నుండే వారికి అవగాహన కల్పిస్తూ దేశభక్తుల జీవితాల గూర్చి పిల్లలకు వివరించాలని చిన్ననాటి నుండి విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులను తమ తల్లిదండ్రులుగా భావించి గౌరవించాలని విద్యార్థిని విద్యార్థులకు హితబోధ చేశారు. ఉపాధ్యాయులు బండి రామకృష్ణ దృష్టికి స్కూలుకు అవసరమైన రేకుల షెడ్డు నిర్మాణం గురించి తెలియపరచగా స్పందించిన బండి రామకృష్ణ ప్రభుత్వ నిధులతో షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. జనసేన కార్పొరేటర్ ఛాయాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువుల పట్ల శ్రద్ధ వహించి వారికి ఉన్నతమైన విద్యను అందించాలని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో స్కూళ్లకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, పినిశెట్టివేణు తోటరాజేష్, చంద్రం, యశ్వంత్ స్కూల్ ఉపాధ్యాయులు వర్రేశివ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించి బంగారు భవిష్యత్తును కాపాడాలని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు కోరారు. మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడంతోపాటు చిన్నారులకు నూతన దుస్తులను అందించి వారు అంగన్వాడీ కేంద్రంలో చదువుకున్నట్లు వారిని ఎలిమెంటరీ పాఠశాలకు పంపిస్తూ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామనగరం అంగన్వాడి మూడు లో జరిగిన గ్రాడ్యుయేషన్ డేను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కు చిన్నారుల తల్లులకు పలు సూచనలు సలహాలు అందించడంతోపాటు అంగన్వాడీలో ప్రభుత్వము నుండి అందిస్తున్న పౌష్టికాహార వివరాలను తెలియజేసిఅంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలో చదువుకున్న విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు చదువులో ముందంజలో నిలుస్తారని వివరించారు. అంగన్వాడీల ద్వారా పాఠశాలలో చేరిన విద్యార్థులు విద్యలో ప్రతిభను కనబరిచి ప్రశంసాలు అందుకున్న విషయాలను గుర్తు చేశారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దబడతారని తల్లులు వారి యొక్క పిల్లలను అంగన్వాడీలో చేర్పించి సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, లీలావతి, రోజా, రాణి, సరిత, దుర్గ భవాని, ఆశా కార్యకర్త ప్రశాంతి ఎం ఎల్ హెచ్ పావని లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీషిర్డి సాయిబాబా 27వ వార్షికోత్సవం



చల్లపల్లి, జూన్ 21, మేజర్‌న్యూస్ : పాగోలు గ్రామంలోని శ్రీషిర్డి సాయిబాబా ప్రశాంత నిలయంలో బాబా వారి 27వ వార్షిక ఆరాధనా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనెల 13వ తేదీన సాయిబాబా జీవిత చరిత్ర పారాయణతో ప్రారంభమై శుక్రవారంతో ముగిశాయి. ఉదయం క్షీరాభిషేకము, సహస్రనామ పూజలు జరిగాయి. మధ్యాహ్నం కంఠంనేని అప్పయ్యచౌదరి రమాదేవి దాతృత్వంతో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. కోవెలమూడి అరుణకుమారి పర్యవేక్షణలో వార్షికోత్సవ కార్యక్రమాలు జరిగాయి.

## ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య ప్రమాణ స్వీకారం



**నందిగామ, జూన్ 21, మేజర్ న్యూస్:** ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన తంగిరాల సౌమ్య శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి నాయకులు కత్తురోజు శ్రీనివాసచారి, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ లు పత్రిక ప్రకటన ద్వారా అభినందనలు తెలుపుతూ ఈ నాలుగు పదాల మాట అసెంబ్లీలో తంగిరాల సౌమ్య పలికిన ఉద్వేగ భరితమైన క్షణాల వెనుక... నందిగామ చరిత్రలో సాధించిన తిరుగులేని ఈ చారిత్రక విజయానికి ముందు,గడిచిన ఐదు సంవత్సరాలుగా... అవినీతితో నిండి, అరాచకాలతో పండి అధికార పార్టీ వారు సాగించిన అహంకారం పూరిత దుర్మార్గమైన పాలనపై అలుపెరుగక సాగించిన ఉద్యమాలు ఉన్నాయన్నారు.బాధ్యతగల నిర్మాణాత్మక ప్రతిపక్ష నాయకురాలిగా ప్రజా సమస్యలపై, అధికార పార్టీవారి అక్రమాలపై నిరంతరం సాగించిన పోరాటాలు,ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కోలేక... వ్యక్తిగత విమర్శలతో చేసిన ఎదురు దాడులు...సోషల్ మీడియా వేదికగా ఒక మహిళ అన్న కనీస విచక్షణ కూడా లేకుండా ఆమె వ్యక్తిత్వ హననానికై సాగించిన వేట, అంతులేని అవహేళనలను, అవమానాలు భరించాము. వీటన్నింటిని పంటి బిగువున భరించి, పార్టీ శ్రేణులను కాపాడుకుంటూ...చెదరని చిరునవ్వుతో, చెరగని అత్మ విశ్వాసంతో ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపి పట్టు వీడకుండా పట్టుదలతో సాగించిన పోరాటాలు అన్నారు. ఇలా సాగిన సుదీర్ఘ ప్రయాణమే శుక్రవారం అసెంబ్లీ హాలులో విన్న “ఆ నాలుగు మాటల విజయం” వెనుక ఉన్నది. అలాగే రేపు నందిగామను ప్రగతి పథంలో ముందుకి నడపడానికి అవసరమైన స్ఫూర్తిని అందించే విషయం అన్నారు.

## సచివాలయంలో సీఎం, డిప్యూటి సీఎం చిత్రపటాలు



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో గల ఐదవ వార్డు సచివాలయంలో గల 14,15 వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్, నాయకులు కార్యకర్తలు సచివాలయాన్ని సందర్శించి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను సచివాలయంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఈరోజు శాసనసభలో ప్రమాణ స్వీకార సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచా కాల్చడం జరిగిందన్నారు. అనంతరం టిడిపి జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న జరిగిన ఎన్నికలు కనివిని ఎరిగిన రీతిలో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పారని అన్నారు. రావణ కష్టం వదిలి ఆంధ్రప్రదేశ్లో రామరాజ్యం ప్రారంభమైందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ అనుముల నాగమల్లేశ్వరి, మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు, అనుముల పూర్ణచంద్ర, 15వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎస్కే మతిన్, ప్రధాన కార్యదర్శి జంపాన శ్రీనివాసరావు, జనసేన మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సేనాపతి పైడేశ్వరరావు, వంగపాటి నాగరాజు, మోడీ ఏడుకొండలు, పరస సుధీర్, సింగరాజు భరత్, జగదీష్, సచివాలయ ఎడ్మిన్ ఇసుకపల్లి ప్రభుదాస్, వీఆర్వో సిహెచ్ శ్రీనివాస్, పూర్ణ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతుసంఘం ఆధ్వర్యంలో ఏరువాక రైతు మహోత్సవం



**చల్లపల్లి, జూన్ 21 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అవనిగడ్డ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం వక్కలగడ్డలో శుక్రవారం ఏరువాక రైతు మహోత్సవం (ఏరువాక పౌర్ణమి) ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గోగినేని రత్తయ్య పొలంలో సంప్రదాయబద్ధంగా కాడి ఎద్దులకు, నాగలికి పూజలు చేసి దుక్కులు దున్నారు. నేలతల్లికి పూజలు చేసి ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఆశాజనకంగా సాగాలని కోరుకున్నారు. నాగలి పట్టి పొలం దున్నుతూ గ్రామీణ రైతు సంస్కృతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, నియోజవకర్గ అధ్యక్ష కార్యదర్శులు వేమూరి రత్నగిరిరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, పోతుమర్తి నాగమణి, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, పశువైద్యాధికారులు డాక్టర్ మనోజ్, డాక్టర్ వినోద్, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూఎన్ఐడీఓ అసెస్మెంట్ బృందంతో కమీషనర్ సమావేశం

## అధికారులతో ఎస్టీపీలను సందర్శించిన బృందం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం నాడు కమాండ్ కంట్రోల్ రూమ్ లో యునిడో ప్రతినిధుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఫెసిలిటీ (జీఈఎఫ్) నిధులతో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (యూఎన్ఐడీఓ) సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ (ఎస్సీఐఏపీ) ప్రాజెక్టులో భాగంగా సుమారు 11 కోట్ల రూపాయలతో విజయవాడ నగరపాలక సంస్థ నగర పరిధిలో ఉన్న ఎస్టీపీలు, డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లను అభివృద్ధి పరిచి, పర్యావరణ హితమైన బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాట్లు చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు అనుగుణంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో, బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను తగ్గించడంలో ఈ ప్రాజెక్ట్ ప్రభావాన్ని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, యూఎన్ఐడీఓ బృందానికి తెలిపారు. యునిడో ప్రతినిధులు విజయవాడ నగర పరిధిలో ఉన్న ఎస్టీపీలను సందర్శించారు. దీనిలో భాగంగా యూనిడో బృందం బి ఓ డి లెవెల్స్ ( కాలుష్యం) తక్కువ ఉన్నట్లు తెలిపింది. పెరుగుతున్న గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం కోసం స్థిరమైన అభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంగా యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (యూఎన్ఐడీఓ) నిర్వహిస్తున్న సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ప్రాజెక్టు (ఎస్సీఐఏపీ) ద్వారా భారత ప్రభుత్వం గృహ, పట్టణ



వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎమ్ఓహెచ్ యూఏ) నిధుల సహకారంతో గ్రీన్ హౌస్ వాయుఉద్ధారాలను తగ్గించడం ద్వారా స్థిరమైన అభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో 5 పైలెట్ నగరాలు అంటే మైసూర్, జైపూర్, భోపాల్, విజయవాడ, గుంటూరు నగరాలలో నిర్వహిస్తుంది. ఈ నగరాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా 11 అభివృద్ధి చెందుతున్న దేశాలలో అమలు చేసింది. ఈ సమావేశం లో తోమస్జ్ పవేలేక్ ఇంటర్నేషనల్ కన్సల్టెంట్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, యూఎన్ఐడీఓ వియన్నా, నందపాల్ సింగ్ సీనియర్ టెక్నికల్ అడ్వైజర్, ఎస్సీఐఏపీ ఇండియా, యూనిడో, న్యూఢిల్లీ, వెంకట రమణారావు పెర్కారి, అర్బన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్మెంట్ స్పెషలిస్ట్, (విజయవాడ, గుంటూరు)సిటీ కోఆర్డినేటర్, ఇండియా, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కే.వీ సత్యవతి, యస్ ఈ రామ్ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.




# భారీ విస్తరణ దిశగా దక్కన్ ఛాయ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** చాయ్...తాగరా... చురుకుగా భాయ్... అని మెగా స్టార్ పాట అందరికీ గుర్తుండే ఉంటుంది. ఉదయం నిద్ర లేవగానే ప్రతి ఒక్కరూ టీ తాగాలని అనుకుంటారు. ఎక్కడ రుచిగా దొరుకుతుందా అని ఎదురు చూస్తుంటారు.. అలాంటి చాయ్ ప్రియుల కోసం దక్కన్ ఛాయ్ తమ ఔట్ లెట్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం 250 ఔట్ లెట్ల తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న దక్కన్ ఛాయ్ ప్రస్తుతం వాటిని 1000 ఔట్ లెట్లకు ఫ్రాంచైసీ పద్ధతిలో దేశ వ్యాప్తంగా విస్తరిం చాలని భావిస్తోంది. ఈ మేరకు శుక్రవారం దక్కన్ ఛాయ్ ప్రతినిధులు శ్రీనివాసరావు, వీరన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొత్తగా వ్యాపార రంగంలోకి వచ్చే వారితో పాటు యువ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. 1000 ఔట్ లెట్ల ఏర్పాటు ద్వారా సుమారు 2 వేలమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ముందుకు సాగుతున్నామని వివరించారు. ఆర్ట్ ఆఫ్ టీ మేకింగ్ కోర్సు ద్వారా యువతకు శిక్షణ కూడా అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో స్టోర్లను రెట్టింపు చేస్తాం :** వచ్చే ఏడాది మార్చి కల్లా తెలుగు రాష్ట్రాల్లో దక్కన్ చాయ్ స్టోర్లను రెట్టింపు చేస్తామని శ్రేయాస్ గ్రూపు ఛైర్మన్ జి శ్రీనివాస్ రావు, దక్కన్ చాయ్ సిఇఒ జి వీరన్న తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం తమకు 220 దక్కన్ చాయ్ అవుట్లెట్లు ఉన్నాయని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలు సహా ఒడిస్సా, కర్నాటకలో తమ కార్యకలాపాలు ఉన్నాయని, త్వరలోనే మహారాష్ట్ర, తమిళనాడుకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశ వ్యాప్తంగా 1000 ఫ్రాంచైజీ స్టోర్లకు విస్తరించాలనేది తమ ప్రధాన లక్ష్యమన్నారు. దీంతో 2000 మందికి ఉపాధి కల్పించాలని నిర్దేశించుకున్నామన్నారు. ఒక్కో ఫ్రాంచైజీకి రూ.6.5 లక్షల వ్యయం అవుతుందన్నారు.

**త్వరలో వస్త్ర వ్యాపారంలోకి :** త్వరలోనే వస్త్ర వ్యాపారంలోకి ప్రవేశించనున్నట్లు శ్రీనివాస్ రావు తెలిపారు. ఆగస్ట్ 15న మెన్స్వేర్ స్టోర్లను ప్రారంభించనున్నామన్నారు. ముందుగా తిరుపతి, మదనపల్లి, చిత్తూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.



## ఘనంగా జరిగిన జగన్నాథస్వామి కళ్యాణం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జగన్నాథ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ జగన్నాథ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నవ కుంభారాధన, పంచామృత కలెసరాధన, చతుర్దశ ఆహ్వానం,విశేష మహాభిషేకం,నిత్య హోమాలు, మహా శాంతి హోమం, బలిహరణ విశేషాలు నీరాజ మంత్రపుష్పాలతో కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గణపవరం చానువిల్లి గ్రామం చెందిన యాజ్ఞిక నిర్వాహకులు శ్రీనివాసుల లక్ష్మీనారాయణ పార్థసారథి ఆచార్యులు, ఆలయ అర్చకులు బృందావనం సుధీర్ చే కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రువారం రాత్రి న్యాయవాది లంకిశెట్టి బాలాజీ గృహంలో బాలాజీ వనజ దంపతులు ఎదురుకోలానిర్వహించారు.అనంతరం దివ్య తిరుకళ్యాణం కాపవరపు శ్రీనివాసబాబు లక్ష్మీ దంపతులచే నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి గోవాడ వెంకట కృష్ణారావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి అంజిబాబు లంకిశెట్టి సాయిబాబు, లంకిశెట్టి హరిబాబు, మేకల వాసుదేవ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళ్యాణం తిలకించడానికి మచిలీపట్నం పరిసర ప్రాంతాల నుండి జగన్నాథ భక్తులు హాజరైనారు. ఆదివారం ఏడో తారీఖు సాయంత్రం పూరి జగన్నాథ్ స్వామి రథోత్సవ సమయంలోనే మచిలీపట్నం జగన్నాథ స్వామి దేవాలయం నుండి శ్రీ స్వామివారి రథోత్సవం జరుగుతుందని దేవాలయ కార్య నిర్వహణ అధికారి గోవాడ వెంకట కృష్ణారావు తెలియజేశారు.

## ఆరోగ్యవంతమైన నారుమడికి విత్తనశుద్ధి ముఖ్యం



**నూజివీడు మేజర్ న్యూస్:** నాణ్యమైన విత్తనం, ఆరోగ్యంవంతమైన నారు వరిలో అధిక దిగుబడి సాధించడానికి ముఖ్య కారకాలని ఏలూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని ఉషాకుమారి తెలియజేశారు. ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మండలంలోని ఎక్కువ మంది రైతులు దుంప నారుమడులు తయారు చేసుకుంటున్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన నారుమడి పెంచడానికి విత్తనశుద్ధి, సమగ్ర పోషణ యాజమాన్యం, సమగ్ర చీడ పీడల యాజమాన్యం పాటించాలని సూచించారు. ఒక వారానికి 20 కేజీల నాణ్యమైన విత్తనాన్ని నారుమడి కోసం ఎంపిక చేసుకొని మూడు గ్రాముల కార్బెండాజిమ్ తో ఒక కేజీ విత్తనాలను విత్తనశుద్ధి చేసుకుని మండే కట్టుకోవాలన్నారు. నారుమడి కోసం ఎంపిక చేసిన స్థలాన్ని నాలుగు, ఐదు రోజుల వ్యవధిలో బాగా దమ్ము చేసుకుని, చదును చేసుకోవాలన్నారు. పలుచగా నీరు పెట్టి తయారు చేసుకున్న నారుమడిలో మండే కట్టి మొలకెత్తిన విత్తనాన్ని సమానంగా చల్లుకోవాలన్నారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా నాలుగు కేజీల యూరియాను రెండుసార్లు, ఆరు కేజీల ఎస్ఎస్పి, రెండు కేజీల ఎంఓపి ను నారమడిలో చల్లుకోవాలన్నారు. కలుపు నివారణలో భాగంగా బుటక్లోర్ ఒక లీటర్ నీటికి 10 ఏంఎల్ ద్రావణాన్ని కలిపి 3-5 రోజుల లోపల పిచికారి చేసుకోవాలన్నారు. అయినప్పటికీ నారుమడిలో ఇంకా కలుపు కనిపించినట్లయితే నామినిగోల్డ్ 1.2ఎంఎల్ ద్రావణాన్ని లీటర్ నీటిలో కలిపి 8-10 రోజుల లోపల పిచికారి చేసుకోవాలన్నారు. తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నారు మడులను పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆమె కాండం తొలుసు పురుగు ఉనికినీ గమనించామన్నారు. దీన్ని నివారణకు 160 గ్రాముల కారబోఫ్యూరాన్ గుళికలను, నారు పీకడానికి వారం రోజులు ముందు నారుమడిలో చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ, విహెచ్ఏ లు సాత్విక, తోట మురళి, సాయి దుర్గ, ఎఫ్ పి ఓ అధ్యక్షులు చిలుకూరి వెంకటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.